ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 20 | శనివారం 18 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +


మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

## పీపీపీతో నష్టమేలేదు

- పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం..
- వైద్య రంగ అభివృద్ధికి ఇదొక మంచి అవకాశం..
- వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి...
- ప్రైవేటు పార్టనర్‌షిప్‌తో చేస్తే తప్పేంటి..
- మంత్రి సత్యకుమార్ యాదవ్




**అమరావతి, అక్టోబర్ 17 :**

పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం మీడియాతో

2లో

## రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసమే
# కూటమి సంక్షేమం



- ఆర్థిక సాయంతో మాత్రమే పేదరిక నిర్మూలన కాదు..
- ఆత్మగౌరవంతో పేదవారుఎదిగేలా చేయూతనివ్వాలి..
- పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నాం..
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి4 కార్యక్రమం..
- ప్రధాని పర్యటనను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు..
- సిఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, అక్టోబర్ 17 :**

"కేవలం ఆర్థిక సాయం చేస్తే పేదరిక నిర్మూలన జరగదని, వారికి వెన్ను దన్నుగా నిలబడి వారి అభివృద్ధికి కృషి చేయాలని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ లబ్ది చేకూరే విధంగా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు."

2లో

## బార్లలో జరుగుతున్న అవినీతిని బైటపెట్టే దమ్ముందా

- నకిలీ మద్యం అమ్మకాలకే క్యూ ఆర్‌కోడ్‌ని ఎత్తేసారు..
- జనార్ధన్‌కు రెడ్‌కార్నర్ నోటీసులు ఇవ్వలేదు..
- జనార్ధన్‌తో కూటమి పెద్దలు మ్యాచ్‌ఫిక్సింగ్..
- ఏరులై పారుతున్న నకిలీ మద్యం...
- మాజీ మంత్రి పేర్ని నాని




**తాడేపల్లి, అక్టోబర్ 17 :**

నకిలీ మద్యం కేసులో జనం నవ్వుతారనే సిగ్గు ప్రభుత్వానికి, ఎల్లో మీడియాకు లేదంటూ ఎద్దేవా చేశారు మాజీ మంత్రి పేర్ని నాని. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితోనే పోలీసులు జనార్ధన్తో వీడియో చేయించారని ఆరోపించారు. ఇదే సమయంలో చంద్రబాబుకు సవాల్ విసిరారు. బార్లలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టే

2లో

## పాక్ పిచ్చి ప్రేలాపనలు

- భారత్, ఆఫ్ఘాన్‌లతో ఒకేసారి యుద్ధం చేస్తాం
- ఆఫ్ఘాన్ మాపై పరోక్ష యుద్ధం చేస్తోంది..
- అందుకు భారత్ మద్దతు ఇస్తోంది..
- మాట తూలిన పాక్ రక్షణ మంత్రి...
- ఆపరేషన్ సింధూర్ ద్వారా గట్టి దెబ్బ కొట్టినా తీరుమారని పాకిస్తాన్



**ఇస్లామాబాద్, అక్టోబర్ 17 :**

ఆపరేషన్ సిందూర్‌లో చావుదెబ్బతిన్నా పాక్ బుద్ధి మారడం లేదు. ప్రేలాపనలు ఆగడగం లేదు. అఫ్ఘాన్‌తో సరిహద్దె సమస్య, భారత్‌కు అఫ్గాన్ చేరువ కావడాన్ని పాక్ జీర్ణించుకోవడం లేదు. అవసరమైతే ఈ రెండు దేశాలతో ఏకకాలంలో యుద్ధం చేస్తామని మరోమారు పాక్‌రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాటలు తూలారు. ఈ రకంగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనకు దిగింది. అప్ఘానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు

మిగతా 2లో

## లడ్డూ ధరల పెంపు అబద్ధం

- దుష్ప్రచారాలను భక్తులు నమ్మవద్దు
- కొందరు కావాలనే అసత్యప్రచారాలు
- మండిపడ్డ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు



**తిరుమల, అక్టోబర్ 17 :**


శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్దాలు ప్రచారం చేయడంపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర

2లో

## యువతకు భాగస్వామ్యం

### సేవతో సేనాని పేరిట వినూత్న కార్యక్రమం.. పవన్ కళ్యాణ్

**అమరావతి, అక్టోబర్ 17 :**



రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'సేనతోసేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచు కునేందుకు ఖిఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## సామాజిక సేవ పేరుతోఉగ్రవాదం

- ఇద్దరు ఉగ్రవాద సానుభూతిపరుల అరెస్టు
- జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సత్సంబంధాలు
- అరెస్టయిన వారిలో యూపికి చెందిన సజ్జద్ హుస్సేన్, మహారాష్ట్రకు చెందిన తౌఫిక్ ఆలంలు
- ముస్లీం యువత ఆకర్షణకు గురికావద్దు..
- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్‌కుమార్...



**పుట్టపర్తి, అక్టోబర్ 17 :**

ఉగ్రవాద సానుభూతి పరులను అరెస్టు చేసినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధర్మవరంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్న ఇటీవలపట్టుబడ్డ నూర్ మహమ్మద్ ఇచ్చిన సమాచారం మేరకు ఉగ్రవాద సానుభూతి పరులైన ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన

మిగతా 2లో

## వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం

### నారాయణమూర్తి దంపతుల తీరుపై ఘాటుగా స్పందించిన కర్నాటక సిఎం సిద్ధరామయ్య

**బెంగుళూరు, అక్టోబర్ 17 :**

కర్ణాటకలో జరుగుతున్న సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి , సుధామూర్తి నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి సిద్దారామయ్య శుక్రవారం నాడు ఘాటుగా స్పందించారు. తాము చేపట్టినది వెనుకబడిన తరగతుల సర్వే కాదని, జనగణన అని చెప్పారు. 'అది వాళ్లకే వదిలిపెట్టాను. ఇది వెనుకబడిన తరగతుల సర్వే కాదు. వాళ్లకి అర్థం కాకపోతే నేను ఏం చేయగలను? ఇన్ఫోసిస్‌లో ఉన్నంత మాత్రానా వాళ్లు సర్వజ్ఞులా. ఇదెంత మాత్రం వెనుకబడి తరగతుల సర్వే కాదని 20 సార్లు చెప్పాం. ఇది మొత్తం జనాభాను లెక్కించే సర్వే' అని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక వెనుకబడి తరగతుల కమిషన్ చేపట్టిన 'సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వే'లో పాల్గొనరాదని నారాయణ మూర్తి దంపతులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్యూమరేషన్ కోసం ఆ దంపతుల ఇంటికి వెళ్లినప్పుడు తమకు సర్వేఅక్కర్లేదని చెప్పినట్టు అధికారులు తెలిపారు. తాము వెనుకబడిన తరగతులకు చెందిన వారముకాదని, ఆ సామాజిక వర్గం కోసం నిర్వహిస్తున్న సర్వే కావడంతో తాను ఇందులో పాలుపంచుకోవడం లేదని నారాయణ మూర్తి దంపతులు తెలిపారు. తమ విషయంలో సర్వేకు ఎలాంటి ఔచిత్యం లేదని



2లో

# పీపీపీతో నష్టమే లేదు.. వైద్య ఆరోగ్యశాఖా మంత్రి

(మొదటి పేజి (తరువాయి)

మాట్లాడుతూ.. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ప్రజలను తక్కువ అంచనా చేసిన జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారని.. అయినా ఇంకా పాత పద్ధతిలోనే జగన్ వెళుతున్నారని విమర్శించారు. సెల్ఫ్ ÷నాన్స్ స్కీం తెచ్చింది జగనే అని.. ఇప్పుడు ఆయనే విమర్శిస్తున్నారని అన్నారు. బీజేపీ అధికార ప్రతినిధులపై గురుతర బాధ్యతలు ఉన్నాయన్నారు.



ఏ అంశం మాట్లాడినా ఆ విషయంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. ఆగ్రహం, ఆనందం, ఆవేదన అయినా మీడియా సమావేశాల్లో, సభల్లో ముఖంలో కూడా కనిపించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# బార్లలో జరుగుతున్న అవినీతిని బైటపెట్టే దమ్ముందా..!

(మొదటి పేజి (తరువాయి)

దమ్ముందా? అని ప్రశ్నించారు. బార్లలో విక్రయించే మద్యం ఎక్కడిదో లెక్క తేల్చేందుకు ఎల్లో మీడియా సైతం సిద్ధమా అని సవాల్ చేశారు. ఇక, బార్లలో నెలకు రూ.5 కోట్లు భారీ అవినీతి జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు.మాజీ మంత్రి పేర్ని నాని తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..'కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నకిలీ మద్యాన్ని కవర్ చేయడం తెలియక ఎల్లో మీడియా చచ్చిపోతుంది. ఈనాడులో నకిలీ మద్యం మీద వార్తలే లేవు!. నకిలీ మద్యంపై ఆంధ్రజ్యోతి వార్తలు జుగుప్సాకరంగా ఉన్నాయి. జనం నవ్వుతారనే సిగ్గు ప్రభుత్వానికి, ఎల్లో మీడియాకు లేదు. జనార్ధన్, సురేంద్ర నాయుడు, జయచంద్రారెడ్డికి రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వలేదు. నకిలీ మద్యం కేసులో ఏ1 జనార్ధన్ పెళ్లికి వచ్చినట్టు గన్నవరంలో దిగాడు. జనార్ధన్తో కూటమి ప్రభుత్వ పెద్దలు మ్యాచ్ ఫిక్సింగ్ డ్రామాలాడారు. ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో పోలీసులు జనార్ధన్తో వీడియో చేయించారు.

**అన్ని వైన్ షాపులకు పర్మిట్ రూమ్లు..**

కూటమి ప్రభుత్వం వచ్చాక క్యూఆర్ కోడ్ ఎందుకు రద్దు చేశారు. నకిలీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముకోవడానికే క్యూఆర్ కోడ్ ఎత్తేశారు. మళ్లీ ఏడాదిన్నర తర్వాత క్యూఆర్ కోడ్ ఎందుకు తెచ్చారు?. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందానా.. క్యూఆర్ కోడ్ రాగం ఎత్తుకున్నారు. నకిలీ మద్యం వ్యవహారం చేయిదాటి పోతుందనే క్యూ ఆర్ కోడ్ తెచ్చారు. క్యూ ఆర్ కోడ్పై కూటమి నేతలు డ్రామాలు మానుకోవాలి. రాష్ట్రంలో పర్మిట్ రూమ్ లేని షాపులు ఉన్నాయా?. పట్టణాల్లో పర్మిట్ రూమ్కు రూ. 7.5 లక్షలు, గ్రామాల్లో 5 లక్షల చొప్పున వసూలు చేస్తున్నారు. అన్ని వైన్ షాపులకు పర్మిట్ రూమ్లు పెట్టారు. ఏపీలో 3736 మద్యం దుకాణాలు ఉంటే 3736 పర్మిట్ రూమ్లు ఏర్పాటు చేశారు. నకిలీ మద్యంతో ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోంది. రాష్ట్రంలో లక్షా 50వేలకు పైగా బెల్టు షాపులు ఉన్నాయి. బెల్టు షాపులు ఏర్పాటు చేసింది నకిలీ మద్యం విచ్చలవిడిగా అమ్ముకోవడానికే కదా.

**నగదుకే మందు ఎందుకు?..**

రూ.99 మందును రెండు నెలలకే అటక ఎందుకెక్కించారు?. రూ.99కే మందు దొరికితే నకిలీ మద్యం అమ్ముకోవడం కుదరదు కాబట్టే ఆపేశారు. కూటమి ప్రభుత్వంలో పది శాతం కూడా డిజిటల్ పేమెంట్స్ లేవు. వైన్ షాపుల్లో 25 శాతం డిజిటల్ పేమెంట్స్ అంటే చంద్రబాబు ఎలా నమ్ముతున్నారు?. నగదుకే మందు ఎందుకు అమ్ముతున్నారో ప్రజలకు తెలియదా?. జనార్ధన్ ఫ్యాక్టరీలో మందు నకిలీయే కానీ.. ప్రమాదం కాదట!. నకిలీ మద్యం అయినా తాగేయమని అధికారులు, ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు' అంటూ మండిపడ్డారు.చంద్రబాబుకు సవాల్ చంద్రబాబు.. బార్లలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టే దమ్ముందా?. నెలకు రూ.5 కోట్లు దండుకుని బార్లలో పెద్ద ఎత్తున స్కాం చేస్తున్నారు. ప్రభుత్వ డిపోల నుండి కాకుండా బయటి నుండి పెద్ద ఎత్తున సరుకు తెచ్చి విక్రయిస్తున్నారు. ఆ మద్యం విక్రయాల కోసం నెలకు రూ.5 కోట్లు లంచాల కింద వసూలు చేస్తున్నారు. ఆ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తొంది?. చంద్రబాబుకు దమ్ముంటే బార్లలో తనిఖీలు చేసేందుకు రాగలరా?. బార్లలో విక్రయించే మద్యం ఎక్కడిదో లెక్క తేల్చేందుకు ఎల్లోమీడియా, రాజకీయ పార్టీల సమక్షంలో మేము సిద్ధం. మా హయాంలో ఊగిపోయిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారు?. నకిలీ మద్యంపై ఎందుకు మాట్లాడటం లేదు?. మద్యం సీసాల మీద క్యూఆర్ కోడ్ పెట్టామని ప్రెస్ మీట్ పెట్టేంత ఖాళీగా చంద్రబాబు ఉన్నారు. రోజుకు రూ.3 లక్షల బిజినెస్ చేయకపోతే బార్లకు నష్టం వస్తుంది. విజయవాడ, తిరుపతి, కర్నూలు, గుంటూరు లాంటి నగరాల్లో నెలకి రూ.80 లక్షల సరుకు ప్రభుత్వం దగ్గర కొనాలి. ఈ మేరకు ఆ షాపులు కొనుగోలు చేస్తున్నాయా?. ప్రభుత్వానికి చాలెంజ్ చేస్తున్నా.. ఆ వివరాలు బయట పెట్టగలరా?.

**కరకట్టకే డబ్బంతా..**

డబ్బంతా కరకట్ట బంగ్లాలోకి వెళ్తుందా? విమానాల్లో హైదరాబాద్ వెళ్తుందో చెప్పాలి. నకిలీ మద్యం తాగినా జనం చనిపోరని ఎల్లోమీడియా రాసింది. అంటే నకిలీ మద్యం తాగొచ్చని



ప్రభుత్వమే స్టాంప్ వేసినట్టు కాదా?. ఇంతకంటే దుర్మార్గం ఇంకొకటి ఉంటుందా?. రేపోమాపో జయచంద్రారెడ్డిపై సస్పెన్షన్ ఎత్తేస్తారు. జనార్ధనికి బెయిల్ ఇప్పించి బయటకు తెస్తారు. నకిలీ మద్యం తయారు చేసిన జయచంద్రారెడ్డి, జనార్ధన్, సురేంద్ర నాయుడు ఫోన్లను అధికారులు ఎందుకు సీజ్ చేయలేదు?. ఏ సంబంధం లేని జోగి రమేష్ ఫోన్లను ఎందుకు సీజ్ చేశారు?. అన్ని వర్గాల ప్రజలను పథకాల పేరుతో చంద్రబాబు నిలువునా మోసం చేశారు. పిఠాపురం వర్మ నుండి తాగుబోతుల వరకు ఇలా అందరినీ మోసం చేశారు. మద్యం షాపుల ఓనర్లను కూడా చంద్రబాబు మోసం చేశారు. ఈ విషయం వచ్చే సెప్టెంబరు నాటికి తెలుస్తుందన్నారు.

# సామాజిక సేవ పేరుతో ఉగ్రవాదం

(మొదటి పేజి (తరువాయి)

సజ్జద్ హుస్సేన్, మహారాష్ట్రకు చెందిన తౌఫిక్ అలాం షేక్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు వీరిద్దరూ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థతో సామాజిక మాధ్యమాల ద్వారా సంబంధాలు పెట్టుకున్నారన్నారు. దేశంలో ఉగ్రవాద చర్యలకు, దేశంలో అల్లర్ల సృష్టించే కార్యకలాపాలకు వీరు ప్రణాళికలు చేస్తున్నట్లు సమాచారం తమకు అందిందన్నారు. తాము అరెస్టు చేసిన ఈ ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో వున్న జైషే ఆధారిత వాట్సాప్ గ్రూపులు, ఛానెల్స్‌లో క్రియాశీలక సభ్యులుగా వున్నారన్నారు. వీరు జైషే మహమ్మద్ చీఫ& తల్హాభాయ్, మౌలానా మసూద్‌తో ప్రత్యక్ష సంబంధాలు కలిగి వుండి యువతను ఆకర్శించి పాకిస్తాన్‌లో శిక్షణనిచ్చి భారతదేశంలో ఉగ్రవాద చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిసిందన్నారు. భారతదేశంలో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో, ఇతర నిషేధిత ఉగ్రవాద సంస్థలతో కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం వుందన్నారు. ముఖ్యంగా ముస్లీం యువతను ఆకట్టుకుని విద్వేశాలను వారి మనసులో నాటుకునేలా తర్ఫీదిచ్చి ఉగ్రవాదులుగా తయారు చేస్తున్నారన్నారు. దీంతో వీరిని అరెస్టు చేసి వారినుంచి ఉగ్రవాద చర్యలకు వినియోగించే పలు వస్తు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

**కఠిన చర్యలు తప్పవు...జాగ్రత్త..**

ఉగ్రవాద సంస్థలతో వాట్సాప్‌ల ద్వారా సత్సంబంధాలు పెంచుకుని దేశానికి ముప్పు కలిగించే విధంగా వున్న వ్యక్తుల సమాచారం తమకు అందిన వెంటనే ఉపేక్షించకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ హెచ్చరించారు. ముఖ్యంగా ముస్లీం యువతను ఉగ్రవాదులు మతం ముసుగుతో సేవా కార్యక్రమాల పేరుతో ఆకర్శిస్తారని అలాంటి వారి వలలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం ఉగ్రవాద సానుభూతిపరులను అరెస్టు చేయడంలో కీలకపాత్ర పోషించిన ధర్మవరం ఎస్డీపీవో హేమంత్ కుమార్ బృందాన్ని ఎస్పీ



అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఎస్పీతో పాటు డీఎస్పీ హేమంత్‌కుమార్, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, ముదిగుబ్బ సిఐ శివరాముడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసమే సంక్షేమం

## ప్రధాని మోడీ సూపర్ జీఎస్టీ సభ గ్రాండ్ సక్సెస్.. అందరికీ సిఎం అభినందనలు

(మొదటి పేజి (తరువాయి)

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

**ప్రధాని కర్నూలు పర్యటన విజయవంతం అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్నూలు జిల్లా పర్యటన విజయవంతమైందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మంత్రులు, వివిధ శాఖల అధికారులను సీఎం చంద్రబాబు



అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో ప్రధాని నాలుగోసారి పర్యటించారని తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ పర్యటనలో భాగంగా కర్నూలు జిల్లాలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని ఉద్ఘాటించారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ పర్యటనలో అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ప్రశంసించారు. ప్రధాని మోదీ సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని పేర్కొన్నారు. శ్రీశైలం మల్లన్న ఆలయ దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని తెలిపారు. జీఎస్టీపై నెల రోజులపాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# గాజా శాంతి ... ఇజ్రాయిల్ ఓకే

(మొదటి పేజి (తరువాయి)

ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాయుడు పేర్కొన్నారు.

# పాక్ పిచ్చి ప్రేలాపనలు

(మొదటి పేజి (తరువాయి)

వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేశారు. తాలిబన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ..ఖ్వాజా ఆసిఫ్ ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్న ఎదురుకాగా...అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను అని చెప్పనంటూ భారత్ గురించి నోరుపారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. వారివల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో ఇరుదేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దాంతో ఇరువైపులా ప్రాణనష్టం సంభవించింది. పాక్ పై దాడులు ప్రారంభమైనపుడు అఫ్గాన్ విదేశాంగ మంత్రి దిల్లీలోనే ఉన్నారని, భారత ఆదేశాల మేరకే తమపై దాడులు జరిగాయని పాక్ ఆరోపిస్తోంది. భారత్ తరఫున అఫ్గానిస్థాన్ తమపై పరోక్షయుద్ధం చేస్తోందని పాకిస్థాన్ రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఆరోపణలు చేశారు. వీటికి భారత్ ప్రభుత్వం గట్టిగా కౌంటర్ ఇచ్చింది. పాక్ ఉగ్రవాద సంస్థలకు ఆతిథ్యమిచ్చి వారి కార్యకలాపాలను ప్రోత్సహిస్తోంది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగువారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటు. అఫ్గానిస్థాన్ తన సొంత భూభాగాలపై సార్వభౌమత్వాన్ని చెలాయించడం పాక్‌కు కోపం తెప్పిస్తోందని భారత విదేశాంగశాఖ మండిపడింది.

# వారి విజ్ఞతకే వదిలేస్తున్నా

(మొదటి పేజి (తరువాయి)

ప్రకటిస్తూ సర్వే ఫారంపై సుధామూర్తి సంతకం చేసినట్టు తెలుస్తోంది. ఈ పక్రియకు దూరంగా ఉంటున్నట్టు పేర్కొంటూ మూర్తి దంపతులు డిక్లరేషన్ కూడా ఇచ్చారు. ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి దంపతులు సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని తీసుకున్న నిర్ణయంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ, సర్వేలో పాల్గొనమని తాము ఎవరినీ బలవవంత పెట్టడం లేదని, ఐచ్ఛికంగా సర్వేలో పాల్గొనవచ్చని చెప్పారు. కాగా, ఇన్ఫోసిస్ మాజీ సీఈవో మోహన్‌దాస్ పాయ్ సైతం కులసమీకరణపై విమర్శలు గుప్పించారు. 'ఉద్యోగులకు లభిస్తున్న పెద్ద పేమెంట్లు, ప్రయోజనాలతో పోల్చుకుంటే ఇది చాలా చిన్నది. కర్ణాటకలో మంత్రులకు మంచి ఉద్యోగాలు, టక్నాలజీ, అభివృద్ధి కంటే కులం, కుల సర్వేలు, బుజ్జగింపులపైనే ఎక్కువ ఆసక్తి ఉంది' అని అన్నారు. కర్ణాటక హైకోర్టు కూడా ఇటీవల తమ ఉత్తర్వుల్లో సోషియో-ఎకానమిక్, ఎడ్యుకేషన్ సర్వే తప్పనిసరి కాదని బహిరంగంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివరాలపై సర్వేయర్లు పట్టుబట్ట రాదని, సేకరించిన సమాచారం మొత్తం బీసీ కమిషన్‌కు మినహా పూర్తి కాన్ఫిడెన్షియల్‌గా ఉంచాలని ఆదేశాలిచ్చింది. వెనుకబడిన తరగతుల వారికి ప్రయోజనాలు చేకూర్చేందుకు ఉద్దేశించిన సర్వేలోని సమాచారం పౌరుల హక్కులను ఉల్లంఘించేలా ఉండరాదని పేర్కొంది.

# మత్స్యకారుల జీవితాల్లో మార్పు

## వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష

## జాలర్లకు మేలు జరిగే నిర్ణయాలపై ఆరా



**అమరావతి, అక్టోబర్ 17:**

ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. యన సూచనలను అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.



# అడ్డగోలుగా టపాసుల షెడ్లు...

**రాయదుర్గం, అక్టోబర్ 17:**
రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో ఎలాంటి అనుమతులు లేకుండా టపాసుల విక్రయ షెడ్లు వెలిశాయి. కాలేజ్ యాజమాన్యం అనుమతి లేకుండా టపాసుల విక్రయ యజమానులు షెడ్లు నిర్మించుకున్నారు. కాలేజ్ మైదానంలో టపాసుల షెడ్లు వేయకూడదని కాలేజ్ యాజమాన్యం ప్రతి ఏడాది టపాసుల విక్రయ యజమానులకు సూచిస్తూనే ఉన్నారు. అయినా కూడా కాలేజ్ యజమాన్యం ఆదేశాలను పట్టించుకోకుండా టపాసుల విక్రయ కేంద్రాలు షెడ్లు వ్యాపారస్తులు వేస్తున్నారు. మాకు ఎవరి అనుమతి అవసరం లేదు. మమ్ములను ఎవరు ఏమి చేసుకోలేరు. మేమింతే. ఎవరి మాటలు వినం. మీకు చేతనైతే ఏమైనా చేసుకోండి. మేము భయపడం. రెవెన్యూ, పోలీసులు, రాజకీయ నాయకుల అనుమతితో టపాసుల షెడ్లు వేసుకున్నాం. కాలేజ్ యజమాన్యాన్ని అడగాల్సిన అవసరం మాకు లేదు. అడ్డం వస్తే మీ ఇష్టం. ప్రతిఫలం అనుభవిస్తారు. అంటూ పరోక్షంగా పాఠశాల యజమాన్యాన్ని టపాసుల విక్రయ యజమానులు బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ఏడాది దీపావళి పండుగ సందర్భంగా వారం రోజులపాటు టపాసుల అమ్మడానికి తాత్కాలిక షెడ్లు వేసుకుంటున్నాం. గత 20 ఏళ్లుగా ఏ ఒక్క అధికారి గానీ మాకు అడ్డు చెప్పలేదు.... ప్రభుత్వ విద్యాలయ మైదానంలో టపాసుల షెడ్లు వేసుకుంటే తప్పేముందని టపాసులు విక్రయ యజమానులు అంటున్నారు. కాలేజ్ మైదానంలో దాదాపుగా 15 టపాసుల విక్రయ షెడ్లు నిర్మించారు. ఇక్కడ వారం రోజులపాటు టపాసులు విక్రయం జరగడం వలన చెత్త చెదార పెరిగిపోవడంతో పాటు టపాసుల మందు కాలుష్యం ఏర్పడి విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం కలిగే ప్రమాదం ఉందని పాఠశాల యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేస్తుంది. కాలేజ్ మైదానం పక్కనే ఏపీ మోడల్ రెసిడెన్ స్కూల్, జూనియర్ కాలేజ్ , హైస్కూల్ ఉన్నాయి. టపాసులు విక్రయ కేంద్రాలు ఊరి చివరన ఉన్న మైదానంలో షెడ్లు నిర్మించుకోవాలని రెవెన్యూ పోలీసులు మున్సిపల్ శాఖ యంత్రాంగం సూచించిన కూడా టపాసుల విక్రయ యజమానులు కాలేజ్ మైదానంలోనే టపాసులు విక్రయాలు చేస్తున్నారు.

### కాలేజి మైదానంలో ఏర్పాటు.. యాజమాన్యం అనుమతి లేదు.. అవసరం లేదంటున్న దుకాణదారులు...


రాయదుర్గం పట్టణంలోని నడిమధ్య ఉన్న కాలేజ్ మైదానంలో వెలిసిన టపాసుల షెడ్లు




**అనుమతి ఇవ్వలేదు.. కాలేజ్ యజమాన్యం..**
కాలేజ్ మైదానంలో టపాసుల విక్రయానికి తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని కాలేజ్ యజమాన్యం తెలిపింది. మైదానంలో టపాసుల విక్రయాల షెడ్లు నిర్మాణాలు విక్రయాలు చేయకూడదని ప్రతిసారి చెప్పిన మా ఆదేశాలు టపాసుల విక్రయ యజమానులు లెక్కచేయడం లేదని కాలేజీ యాజమాన్యం తెలిపింది. ఈ విషయాన్ని రెవెన్యూ, మున్సిపల్ శాఖ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినా టపాసుల విక్రయ షెడ్లు నిర్మాణం అవుతున్నాయని కాలేజ్ యజమాన్యం విచారం వ్యక్తం చేసింది.

## పేరం స్వర్ణలతకు పరామర్శ
### మహిళా కమిషన్ మాజీ చైర్మెన్ గజ్జలలక్ష్మీ

**తాడిపత్రి అక్టోబర్ 17:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట మహిళ ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతని శుక్రవారం మహిళా కమిషన్ మాజీ చైర్మెన్ గజ్జల లక్ష్మీ పరామర్శించారు. హైదరాబాద్ లో బ్రెయిన్ సర్జరీ చేయించుకుని తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పేరం స్వర్ణలతని వారి నివాసం నందు మాజీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జల లక్ష్మీ పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా 'కోలుకోవాలని ఆకాంక్షించారు.


పేరం స్వర్ణలతను పరమర్శిస్తున్న లక్ష్మీ

## దోమలపై దండయాత్ర అవగాహన ర్యాలీ

**తాడిపత్రి, అక్టోబర్ 17:**
పట్టణంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా సంజీవనగర్- 24 సచివాలాయం రోడ్డు, విజయనగర్ కాలనీలో శుక్రవారం కౌన్సిలర్ కోటా సుశీలమ్మ ఆధ్వర్యంలో దోమలపై దండయాత్ర, పరిసరాల పారిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ కోట సుశీలమ్మ మాట్లాడుతూ శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డులో పరిసరాల పారిశుభ్రత పాటించాలని కాలనీ వాసులకు సూచించామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇన్ ఛార్జ్ కోట లక్ష్మిరెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ సదస్సుకు
# హాజరైన బాణా నాగేశ్వర్ రెడ్డి

**తాడిపత్రి, అక్టోబర్ 17:**
రాజస్థాన్‌లోని జైపూర్‌లో గత రెండు రోజులుగా రాజస్థాన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, కేంద్ర ప్రభుత్వ గుర్తింపునున్న హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ సదస్సుకు నేషనల్ టీం, ఢిల్లీ వారి ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి హాజరైనారు. ఈ జాతీయ సదస్సుకు జాతీయ ప్రెసిడెంట్, జాతీయ ఛైర్మన్, జనరల్ సెక్రటరీ, నేషనల్ కమీషనర్, నేషనల్ సెక్రటరీ, నేషనల్ జాయింట్ సెక్రటరీ, అంతర్జాతీయ కమీషనర్, నేషనల్ గైడ్స్ కమీషనర్ హాజరైనారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, హర్యానా, పంజాబ్, జమ్మూ కాశ్మీరు రాష్ట్ర కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల ద్వారా ఎన్నికైనందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యుల తరపున రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి బాణా నాగేశ్వర్ రెడ్డి సభలో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో హిందుస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ తమ కార్యకలాపాలను ప్రతి పాఠశాలలలో, కళాశాలలలో అభివృద్ధి పరచి ప్రతి విద్యార్థి, విద్యార్థినులు ఈ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో భాగస్వాములు కావాలని కోరారు. దేశంలోని కళాశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభించిన మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని, కేంద్రంలో రాష్ట్రపతి, రాష్ట్రంలో గవర్నర్ ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ ల ఆశయం ప్రతీ విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్‌లలో తప్పనిసరిగా పాల్గొనాలని, తద్వారా విద్యార్థులలో దేశభక్తి పెంపొంది, ఉన్నత పౌరులుగా రూపొందుతారని తెలిపారు.


జాతీయ సదస్సులో ప్రసంగిస్తున్న బాణా నాగేశ్వర్ రెడ్డి


జాతీయ సదస్సుకు హాజరైన బాణా నాగేశ్వర్ రెడ్డి

## వృద్ధురాలిపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల జైలుశిక్ష
### 4వ సెషన్స్‌కోర్టు జడ్జి హరిత తీర్పు ..

**ఆత్మకూరు, అక్టోబర్ 17:**
వృద్ధురాలిపై అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష, రూ.5000 జరిమానా విధిస్తూ అనంతపురం 4వ సెషన్స్‌కోర్టు జడ్జి హరిత తీర్పు ఇచ్చారు. ఆత్మకూరు మండలం వడ్డుపల్లిలో 2018 జూలై 27వ తేదీ రాత్రి ఓ వృద్ధురాలు (66) ఇంటి ముందు నిద్రిస్తుండగా మదిగుబ్బ గ్రామానికి చెందిన హెచ్ పెద్దన్న (50) అత్యాచారం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అప్పటి ఆత్మకూరు ఎస్సై సాగర్ కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి ఆత్మకూరు సి.ఐ జె.శివనారాయణస్వామి దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. ఈ కేసులో 15 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువైనందున శుక్రవారం ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష , రూ.5000 జరిమానా విధిస్తూ అనంతపురం 4వ సెషన్స్ కోర్టు జడ్జి హరిత తీర్పు వెలువరించారు. ఈ కేసును ఏడిడిఎల్ .పిపి. నారాయణ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.
అనంతపురం జిల్లా ఎస్పి జగదీష్ ఆదేశాల మేరకు, కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ ఎస్ విజయ్ భాస్కర్ గౌడ్ పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై శ్రీనివాసులు, ఏఎస్సై శౌరెడ్డి, కానిస్టేబుల్ షేక్షావలి సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి, నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. అడిషనల్ పి.పి, అప్పటి దర్యాప్తు అధికారి, కోర్టు మానిటరింగ్ సిస్టం విభాగం అధికారులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.



చెన్నకేశవస్వామి ఆలయ వద్ద నుండి ర్యాలీగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.
తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మానవహారం ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

# యాడికిలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

### తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

**యాడికి, అక్టోబర్ 17 :**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయిపై దాడిని ఖండిస్తూ శుక్రవారం యాడికి చెన్నకేశవ స్వామి ఆలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బి.హరిగోపాల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయిపై దాడి జరగడం రాజ్యాంగంపై దాడిగా భావిస్తున్నామన్నారు. దేశంలో దళిత వర్గాల ప్రజలు ఏ స్థాయిలో ఉన్నా ఇలాంటి అగత్యాలు జరగడం బాధాకరం అన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలన్నారు. వారి వెనుక ఎంత పెద్ద శక్తులున్నా వారికి కూడా శిక్షపడేలా కేసు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ ప్రతాపరెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాడిపత్రి నియోజవర్గం కన్వీనర్ దేవరాజ్, ఎమ్మార్పీఎస్ యాడికి మండల అధ్యక్షులు బాలు, యాడికి మండల అధ్యక్షులు వెంగళ శ్రీనివాసులు , మండల ప్రధాన కార్యదర్శి జానకి రాముడు, మండల ఉపాధ్యక్షులు, చిటికెల చిరంజీవి , మండల ఉపాధ్యక్షులు నల్లప్ప , మండల కోశాధికారి విజయ్, మండల కార్యదర్శి సాగర్, ఎంఎస్‌పి నాయకుడు నరసింహులు, సూర్యుడు, గాంధీ, కుళ్లాయప్ప, రామాంజనేయులు, వెంకటేష్ , గుర్రప్ప, రవికుమార్, టైలర్ పుల్లయ్య, టైలర్ బద్రి, పందు శ్రీరాములు, శంకర్, సూర్యనారాయణ, నాగేష్, చిన్న రాముడు, మండలంలోని గ్రామాల డప్పు కళాకారులు కార్యకర్తలు పాల్గొన్నారు.




తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎంఆర్పిఎస్ కన్వీనర్ దేవరాజ్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు గుర్రప్ప. ఎమ్మార్పీఎస్ నాయకులు

# దోమలను నివారిస్తాం.. ఆరోగ్యంగా జీవిస్తాం..

### మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..

**యాడికి, అక్టోబర్ 17 :**
జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ ప్రమీల ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు పెద్దపప్పూరు 1వ సచివాలయంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతాం.. దోమలను నివారిస్తాం.. ఆరోగ్యంగా జీవిస్తాం అని ఇంటింటి ప్రచారం చేశారు. డ్రై డే ఫ్రైడే గురించి వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భవతులకు పౌష్టిక ఆహారం, టీకాల గురించి సూచింరాఉ. కాన్పు సమయంలో 108 ద్వారానే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం ఇంట్లో నీటి తొట్లను శుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత నీరు నింపుకోవాలన్నారు. తాగి పడేసిన టెంకాయ బోండాలు, టీ కప్పులు , ఇంటి ఆవరణలో గల పూలకుండీలు, పాత టైర్లలో నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే చేశారు. జ్వరం వచ్చిన వారికి తీసిన రక్తపూతలను ప్రాథమిక పెద్ద పప్పూరు ఆరోగ్యకేంద్రానికి పంఎపాలన్నారు. ల్యాబ్‌ను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని టెక్నీషియన్ శివరాజన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సిహెచ్ఓ ప్రమీల, మేల్ సూపర్వైజర్ ఎండిఎస్ వలీ, మేల్ హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎం మమత, టెక్నీషియన్ శివరాజన్, ఆశా కార్యకర్తలు కళ్యాణి , షాహీనా పాల్గొన్నారు.



ఇళ్ల వద్ద నీటి తొట్లలో పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు. ల్యాబ్‌ను పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు



గర్భవతులకు అవగాహన కలిగిస్తున్న అధికారి శ్రీనివాసులు

## అనాధాశ్రమంలో అన్నదానం

**గుత్తి, అక్టోబర్ 17:**
గుత్తి పట్టణంలోని కొత్తూరు నందు గల స్వీటీ సేవియర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో క్రీస్తుశేషులు చంద్రగిరి బాల నారాయణ యాదవ్ వర్ధంతి సందర్భంగా వైసీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చంద్రగిరి రాధా యాదవ్ ,అనాధ ఆశ్రమంలో పిల్లలకు వృద్ధులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మా మామగారు బాల నారాయణ యాదవ్ యాదవుల సంఘం ప్రెసిడెంట్ గా తనదైన శైలి ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. మా మామ వర్ధంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల మా మామ గారి ఆత్మ శాంతి చేకూరుతుందని పరలోకం నుంచి ఈ సేవా కార్యక్రమాలు చూస్తుంటారని ఆశిస్తున్నాం తెలియజేశారు స్వీటీ సేవియర్స్ చారి టేబుల్ ట్రస్ట్ నందు అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్ని దానాలు కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చంద్రగిరి రాధా యాదవ్,నంద్యాల కృష్ణయ్య, బాలరవి యాదవ్, రామంజిరెడ్డి, కేశవ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు


అనాధాశ్రమంలో అన్నదానం చేస్తున్న వైసీపీ నాయకురాలు రాధా యాదవ్

## మద్యం దుకాణాల తనిఖీ
### ఎక్సైజ్ అధికారులు..

**గుత్తి, అక్టోబర్ 17:**
గుత్తి పట్టణంలోని నాలుగు మద్యం దుకాణాల్లో శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనంతపురం మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గుత్తి ఇన్స్పెక్టర్4 షాపులలో తనిఖీ నిమిత్తము గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని షాపులనందుగల స్టాకును సురక్ష యాప్ ద్వారా బాటిల్ల ను స్కాన్ చేయగా ఆ బాటిల్స్ అన్నియు ఆ షాపు వే అని నిర్ధారణ అయినది . తదుపరి పై తెలిపిన అధికారులు లైసెన్సు దారుడు మరియు నౌకర్ నామాలకు సురక్ష యాపును డౌన్లోడ్ చేయించి ఆ యాప్ ద్వారా బాటిల్స్ ను ఎలా స్కాన్ చెయ్యాలో వారికి అవగాహన కల్పించినారు. తదుపరి కన్స్యూమర్స్ కూడా సురక్ష యాప్ ను డౌన్లోడ్ చేయించి వారికి కూడా అవగాహన కల్పించారు.



మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారులు



కేంద్ర మంత్రి సోమన్నను సన్మానించిన ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గుండుమల చంద్రప్ప

## కేంద్ర మంత్రి సోమన్నకు ఘన సన్మానం

### రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ..

**అగళి, అక్టోబర్ 17 :**
కేంద్ర రైల్వే, జలవనరుల శాఖ మంత్రి సోమన్నను నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం మడకశిరకు వచ్చిన సందర్భంగా మడకశిర పట్టణంలో కేంద్ర మంత్రి సోమన్నను రాష్ట్ర కుంచిటివక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలసి ,శాలువా కప్పి, పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. కర్నాటక సరిహద్దులో ఉన్న మడకశిర ప్రాంత అభివృద్ధికి తమవంతు బాధ్యతగా కృషి చేయాల్సిందిగా చైర్మన్ లక్ష్మీనారాయణ కేంద్ర మంత్రి సోమన్నను కోరగా అయన సానుకూలంగా స్పందించారని చైర్మన్ తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, కాంట్రాక్టర్ గుండుమల జయప్ప,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప, నాయకులు జక్కేపల్లి మంజునాథ్, బేగార్ల పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**నల్లమాడ, అక్టోబర్ 17:**
నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుక్రవారం పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 1991-92 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వారు గత 14 సంవత్సరాలుగా ప్రత్యేక పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు బహుమతులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో 2024-25 విద్యా సంవత్సరంలో పాఠశాలలో 557 మార్కులు సాధించిన మోక్షిత్‌కు రుద్దం నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున ఆర్ఎన్ ప్రశాంత్ దేశాయ్ రూ పది వేలు, 523 మార్కులు సాధించిన టి. జ్యోత్స్నకు సోవగుట్ట ఎంగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరఫున రూ. 6 వేలు, 519 మార్కులు సాధించిన దేవతేజకు పఠాన్ జబ్బార్ ఖాన్ మెమోరియల్ ట్రస్ట్ తరఫున రూ. 5 వేలు, పాక్షిక వికలాంగుడు సంతోష్‌కు చదివే వెంకటనారాయణ తరఫున రూ. 3వేలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వేమనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. 1992లో పదవ తరగతి పూర్తిచేసిన వారు గత 14 సంవత్సరాలుగా పాఠశాలను మరిచిపోకుండా అదే పాఠశాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేయడం సంతోషకరమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయశంకర్, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, నగదు బహుమతులు అందజేసిన ఎన్ . ఈ. రామాంజనేయులు, పి సలాం ఖాన్ , చంద్రహాస్ రెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి మోక్షిత్‌కు నగదు, మెమెంటో అందజేస్తున్న దృశ్యం



ద్వితీయ బహుమతి అందుకుంటున్న జ్యోత్స్న

# మడకశిరలో పర్యటించిన కేంద్ర మంత్రి సోమన్న

### స్వాగతం పలికిన ఎంపి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ..

**అగళి, అక్టోబర్ 17 :**
కేంద్ర రైల్వే,జల వనరుల శాఖ మంత్రి సోమన్న శుక్రవారం మడకశిరలో పర్యటించారు. హిందూపురం ఎంపి బీకే పార్థసారథి,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తదితరులు కలసి మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి రాయదుర్గం - తుమకూరు రైల్వే పనుల పురోగతిని నేరుగా పరిశీలించేందుకు పావగడ, మడకశిరలను సందర్శించి పనుల పురోగతి గురించి అధికారులతో చర్చించారు. మడకశిర మీదుగా పావగడకు వెళ్లే సందర్భంలో మంత్రి తో పాటు,ఎంపి పార్థసారథిలు మడకశిర పట్టణంలోని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి స్వగృహానికి విచ్చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులు, సోదరులు కలసి మంత్రి, ఎంపిలకు తలపాగాపెట్టి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పావగడలో స్థానిక ఎమ్మెల్యే ఎచ్.వి.వెంకటేష్,స్వర్గీయ పరిటాల రవీంద్ర కుమారుడు పరిటాల శ్రీరాములు తదితరులతో మంత్రి కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. మధ్యాహ్నం మడకశిర పట్టణ సమీపంలో జరుగుతున్న రైల్వే పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్రవకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ ఎమ్మెల్సీ సోదరులు మాజీ సర్పంచ్ చంద్రప్ప,కాంట్రాక్టర్ జయప్ప తదితరులు, మున్సిపల్ ఛైర్మన్, కన్వీనర్లు, జడ్పిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, సింగల్ విండో అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



రైల్వే రోడ్డు బ్రిడ్జిని పరిశీలిస్తున్న రైల్వేమంత్రి సోమన్న



కేంద్ర మంత్రి సోమన్నను సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

## పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణం బలి

### వాహనం అదుపుతప్పి బ్యాంక్ ఉద్యోగి మృతి

**సోమందేపల్లి, అక్టోబర్ 17:**
సోమందేపల్లిలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్డు పై చెత్త మురికి నీరు ప్రవహిస్తున్న పట్టించుకునే వారు లేరు. దీంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. గురువారం వారపు సంత కాగా రాత్రి మార్కెట్ రోడ్డు నుంచి కెనరా బ్యాంక్ ఉద్యోగి శివశంకర్ ద్విచక్ర వాహనంపై వస్తుండగా మురికి నీరు, కుళ్ళిన కూరగాయల పై నుంచి వాహనం వెళ్ళడంతో అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయం కాగా చికిత్స కోసం బెంగళూరు తరలించగా శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడు.





మృతి చెందిన శివశంకర్

# స్టార్టర్ కేబుల్ వైర్ చోరీ

### తాగునీటి బోర్ స్టార్టర్ కేబుల్ వైర్లను టార్గెట్ చేసుకున్న దుండగులు..

**అగళి, అక్టోబర్ 17 :**
మండలంలోని ఇరిగేపల్లి పంచాయతీ నందరాజనపల్లి త్రాగునీటి బోరుకు అమర్చిన కేబుల్ వైర్ చోరీ చేసి స్టార్టర్ ను గురువారం రాత్రి సమయంలో దుండగులు దొంగలించడానికి ప్రయత్నం చేసారని సర్పంచ్ లక్ష్మమ్మ లింగరాజు తెలిపారు. 20 మీటర్ కేబుల్ ను దొంగలించి మోటార్ కాలిపోయేటట్టు దొంగలు చేసారన్నారు. కేబుల్ వైర్ చోరిచేయడం ఇది నాల్గవ సారి అని తెలిపారు. బోర్ బావి ఊరికి సుమారు 1కిలోమీటర్ దూరం ఉండడం,రాత్రి సమయంలో (సింగిల్ పేస్) కరెంట్ ఉండక పోవడంతో చోరికి నిలయంగా మారిందన్నారు. పొలం దగ్గరికి రైతులెవరు రాకపోవడంతో దొంగలకు అవకాశంగా మారిందని అన్నారు. అంతేకాకుండా మండలంలోని ఇనగలూరు పంచాయితీ తొనసనపల్లిలో కూడా తరచూ గ్రామానికి నీటి సరఫరా కోసం బోరుబావికి అమర్చిన స్టార్టర్ కేబుల్ వైర్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిస్తున్నారని ఆ గ్రామ ప్రజలు తెలిపారు. అలాగే కొద్ది రోజుల క్రితం హళ్ళికెర పంచాయతీ ముత్తేపల్లి గ్రామంలో గ్రామాలకు నీటి సరఫరా కోసం రెండు బోర్లకు అమర్చిన కేబుల్ వైర్లను చోరీ చేశారన్నారు. దీంతో గ్రామాలకు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గ్రామ ప్రజలు పంచాయతీ అధికారులు అంటున్నారు. పై విషయాలను గమనించి ఇలాంటి చోరీలు పునరావృతం కాకుండా స్థానిక పోలీస్ అధికారులు దుండగులను పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజా ప్రయోజనాల కోసం పాటు పడాలని మండల ప్రజలు కోరుతున్నారు



స్టార్టర్ కేబుల్ వైర్ కత్తిరించడంతో బయటకు తీస్తున్న దృశ్యం



స్టార్టర్ కేబుల్ వైర్ కత్తిరించడంతో బయటకు తీస్తున్న దృశ్యం

## గ్రామంలో సోలార్‌కు భూములు ఇవ్వం

### సర్వేయర్ల బృందాన్ని అడ్డుకున్న గ్రామస్తులు..

**నంబులపూలకుంట. అక్టోబర్ 17:**
మండల పరిధిలోని వంకమద్ది గ్రామంలో శుక్రవారం సోలార్‌కు భూములు ఇచ్చే అంశంపై స్థానిక ప్రజలతో రెవెన్యూ అధికారులు సమీక్షించారు. వంకమద్ది గ్రామంలో సోలార్‌కు భూములను ఇచ్చేదిలేదని గ్రామప్రజలు అధికారులకు విన్నవించారు. సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు హక్కులు కల్పించకుండా కార్పొరేట్ సంస్థలకు అప్పగించి అన్యాయం చేస్తున్నారన్నారు. గ్రామాలలో ఎక్కువ మంది పేదలు గొర్రెలు మేకలు పశువులను మేపుకొని జీవనం సాగిస్తున్నామని, ఇలాంటి భూములను అప్పగిస్తే తాము ఎలా జీవనం సాగించాలని వంకమద్ది, గురి కాని వారి పల్లి, పెద్దరాము పల్లి గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో ఎక్కడా కూడా సోలార్ కు ప్రభుత్వ భూములు, పట్టా భూములు కాని ఇతర రకాల భూములను సోలార్ కు ఇవ్వడం కుదరదని వారు హెచ్చరించారు. గ్రామ స్థాయిలో సర్వే చేయడానికి వచ్చిన సర్వేయర్ల బృందాన్ని నేటి నుంచి తమ గ్రామంలో ఎలాంటి సర్వేలు చేపట్టరాదని ప్రజలు అధికారులకు సూచించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మా గ్రామాలను సందర్శించి మా భూముల్లో సోలార్ ఏర్పాటు కాకుండా ఆ భూములకు హక్కులను కల్పించాల్సిన బాధ్యత మీదేనని ప్రజలు వివరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీనివాసులు ,వెంకటరమణ సర్వేయర్లు బాబు మానస గ్రామ రైతులు పాల్గొన్నారు.



అధికారులను అడ్డుకున్న వంకమద్ది గ్రామస్తులు

## విద్యార్థులకు సెమిస్టర్-2 పుస్తకాల పంపిణీ

**రోళ్ల, అక్టోబర్ 17 :**
మండల పరిధిలోని దొమ్మరహట్టి గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్.ఎన్ శ్రీధర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలకు రెండవ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అదేవిదంగా విద్యార్థులకు ఎఫ్ ఏ 2 పరీక్ష అసెస్మెంట్ పుస్తకాలను పరిశీలించారు. అనంతరం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్ని పాఠశాలలో ఆపార్ ఐడి వంద శాతం పూర్తి అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు చూడాలని సూచించారు. ఎఫ్ఎ2 అసెస్మెంట్ పుస్తకాలు దిద్ది మార్కులను హెూలిస్టిక్,మార్క్ రిజిస్టర్ నందు నమోదు చేయాలని ఆన్లైన్ నందు నమోదు చేయడానికి సిద్ధం చేసుకోవాలి అని సూచించడం జరిగిందన్నారు పదవ తరగతి విద్యార్థులు అందరూ పాఠ్య పుస్తకాలను శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించడానికి శ్రద్ధగా చదవాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మైలారప్ప,బోధన సిబ్బంది పాల్గొన్నారు..



విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పాఠ పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈఓ శ్రీధర్ ప్రిన్సిపాల్ మైలారప్ప

# జనసమర్థ్ పోర్టల్‌పై అవగాహన సదస్సు

### వివిధ కేంద్ర పథకాలకు దరఖాస్తు విధానంపై ఫీల్డ్ అధికారులకు అవగాహన..

ముదిగుబ్బ, అక్టోబర్ 17:
జిల్లా డీఆర్‌డీఏ పిడి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రమణకుమార్ సూచనలతో ముదిగుబ్బ వెలుగు కార్యాలయంలో శుక్రవారం జనసమర్థ్ పోర్టల్ పై ఫీల్డ్ స్థాయి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మాట్లాడుతూ జనసమర్థ్ పోర్టల్ తో పౌరులు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సులభంగా పొందవచ్చని తెలిపారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. జనసమర్థ్ పోర్టల్‌లో ప్రస్తుతం పీఎం ముద్ర యోజన, ప్రధానమంత్రి వివర్స్ ముద్ర యోజన, పీఎం ఈజీపి(పిఎంఈజిపి), ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన, పీఎం స్వానిధి వంటి పథకాలకు దరఖాస్తులు చేసుకొని పొందవచ్చున్నారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ గోపాల్ పలు వివరాలు తెలియజేశారు. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవడం, దరఖాస్తు స్థితిని పరిశీలించడం, రుణ ఆమోదం వంటి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన ద్వారా ప్రతి కుటుంబం తమ ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ లో ఆర్థిక భారం తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు రాయితీతో సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించబడిందని జరిగిందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పలువురు అధికారులు వివరించారు. చేనేత ముద్ర యోజన తో చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలియపరిచారు. ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం చిన్న వ్యాపారాల స్థాపనకు, అభివృద్ధికి కీలకమని, ఈ రుణం పొందాలంటే అభ్యర్థి వద్ద క్రెడిట్ స్కోర్, గుర్తింపు పత్రాలు, బ్యాంక్ పాస్‌బుక్, యూనిట్ వివరాలు ఉండాలని వివరించారు. ఇవన్నీ జనసమర్థ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే సమర్పించవచ్చని చెప్పారు. ఈ సదస్సులో వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీ, విద్యుత్, జంతు సంరక్షణ, ఆరోగ్యశాఖల అధికారులు, సచివాలయ, వెలుగు సిబ్బంది, ఆర్ఎస్‌కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సుకు హాజరైన వారు

# శంకరేశ్వర స్వామి దేవాలయంలో చోరీ

### వినాయక విగ్రహం అవహరణ.. క్లూస్ టీం సోదాలు..

**అగళి, అక్టోబర్ 17 :**
అగళిలో వెలసిన శంకరేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న పురాతన వినాయకుడి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి చోరీ చేశారు. శివాలయానికి ప్రతినిత్యం పూజల కోసం వెళ్తున్న భక్తులు శుక్రవారం ఉదయం పూజలు నిర్వహించుకోవడానికి వెళ్లి చూడగా అక్కడ ఉన్న వినాయకుడి విగ్రహం కనిపించక పోవడంతో ఆందోళనకు గురి అయినారు. వెంటనే గ్రామ ప్రజలకు సమాచారం తెలపడంతో ఒక్కసారిగా దేవాలయం వద్దకు చేరి పరిశీలించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఏఎస్ఐ శ్రీరాములు ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈవిషయాన్ని సత్యసాయి జిల్లా క్లూస్ టీం కు తెలియజేశారు వెంటనే క్లూస్ టీం అధికారి అనిల్ కుమార్,గుడిబండ ఎస్ ఐ.రాజ్ కుల్లయప్ప తన సిబ్బందితో పాటు వచ్చారు దేవాలయంలో ఉన్నటువంటి వినాయకుని విగ్రహం దొంగిలించిన ప్రాంతమంతా పరిశీలించారు. ఆ ప్రాంతంలో వేలి ముద్రల ద్వారా తెలుసుకోడానికి పూర్తి స్థాయిలో పరిశీలించారు. దేవాలయ సమీప ప్రాంతంలో అక్కడక్కడ తిరిగారు. వినాయకుని తీసుకు వెళ్లిన ప్రాంతం గుడి చుట్టూ ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా ఏఎస్ ఐ శ్రీరాములు గుడి చుట్టుపక్కల ఉన్నటువంటి దేవాలయాలతో పాటు శివాలయం యొక్క చరిత్రను గ్రామ పెద్దలతో అడిగి తెలుసుకున్నారు. లిఖిత పూర్వకంగా రాసుకున్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు శంకరేశ్వర స్వామి శివాలయం దగ్గరకు చేరుకొని జరిగిన విషయాలు తెలిపారు. వీరి వెంట క్లూస్ టీం వెంట ఏ ఎస్ ఐ శ్రీరాములు కానిస్టేబుల్ నాగరాజు శివకుమార్ హెూంగార్డ్ మహేష్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పెద్దల వివరాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు



చోరీ అయిన గణపతి విగ్రహం



వివరాలను వెల్లడిస్తున్న గ్రామస్తులు



గుడి లోపలికి వెళ్లి పరిశీలిస్తున్న క్లూస్ టీం అధికారి. విగ్రహాన్ని ఎత్తుకు వెళ్ళిన చోటును పరిశీలిస్తున్న క్లూస్ టీం అధికారి అనిల్ కుమార్

# కౌతాళం కేజీబీవీ హాస్టల్‌లో వసతులు కరువు

**అపరిశుభ్రంగా మరుగుదొడ్లు..**
**మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలి..**
**సక్రమంగా మెనూ పాటించాలి..**
**ఏఐఎస్ఎఫ్ డిమాండ్ ..**


కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**కౌతాళం, అక్టోబర్ 17:**
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్‌లో కనీస పసతులు కరవయ్యాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. హాస్టల్‌ను ఏఐఎస్ఎఫ్ నాయకురాలు సందర్శించారు. అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్స్, లత, మానస, నాగరత్న, సంగీత, వైశాలి, హర్ష మాట్లాడుతూ కౌతాళం మండలంలో ఉన్న కేజీబీవీ హాస్టల్, అనేక సమస్యలు ఉన్నాయని విద్యార్థులు మా దృష్టికి తీసుకోరావడంతో శుక్రవారం ఈరోజు మధ్యానం



అధ్వాన్నంగా మరుగుదొడ్లు, తాగునీటి కుళాయి

హాస్టల్ సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు అవసరమైన వాష్ రూమ్, టాయిలెట్స్ లో,నీళ్లు లేక నిరుపయోగంగా ఉన్నాయని, ఎప్పుడు స్థానానికి మూత్రవిసర్జనకు నానా అవస్థలు పడుతున్నారని, అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తగినంత అన్నం వడ్డించడం లేదనీ అన్నం తక్కువ వస్తుందని తెలిపారు. అన్నం తిన్న తర్వాత మిలిటర్ నీళ్లు కాకుండా పరిశుభ్రంగా ఉన్న బోర్ నీళ్ళు తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మండల అధ్యక్ష కార్యదర్శి హనుమేష్, సాయివర్మ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురు బసవరాజ్, మాట్లాడుతూ. కేజీబీవీ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని, విద్యార్థులు అర్ధాకాలితో అలమటిస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు. అధికారుల స్పందించి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ,నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ మహిళా కన్వీనర్ లత. భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

# ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తహసీల్దార్ కార్యాలయం ముట్టడి..**
**ఎమ్మార్పీఎస్ నేతలు బండారి హనుమంతు, ముగతి ప్రతాప్..**

**కోసిగి. అక్టోబర్ 17 :**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రాలయం నియోజకవర్గం యంఆర్‌పియస్ కన్వీనర్ బండారి హనుమంతు, కో కన్వీనర్ ముగతి ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం కోసిగి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సామేల్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ముందుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులు అర్పించి నడిమి పాళ్యం నుండి ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇందులో అన్ని గ్రామాలు యం ఆర్ పి యస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భారీ ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై చేసిన దాడి భారత రాజ్యాంగం పై, భారతదేశం పై దాడి జరిగినట్లు వారు అభివర్ణిస్తు దేశంలో ని దళితులకు ఎటువంటి రక్షణ లేదని అని బండారి హనుమంతు, ముగతి ప్రతాప్ అన్నారు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తాం అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గం యం ఆర్ పి యస్ నాయకులు సల్మాన్ రాజు,దేవన్న,జయన్న, చిదానంద ,క్రిష్ణ, యంపిటిసి సభ్యులు రాజు, ఎఐవైఎఫ్ నాయకులు రాజు, ప్రకాష్, అయ్యప్ప, ప్రకాష్,కర్రప్ప, సామేల్,జీవన్,మారేష్,నరసప్ప , డాక్టర్ ముక్రయ్య, భీమయ్య ,రవి,రవిరాజు, హనుమంతు, ప్రకాష్,దేవరాజు, దేవదాసు, అబ్రహం,తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఐకి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

# డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిసి నాగరాజు జన్మదిన వేడుకలు

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 17:**
ఎమ్మిగనూరు పట్టణం లోరాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు శ్రీ మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, ఉపాధ్యక్షులు కమతం వెంకటేష్ గార్ల ఆధ్వర్యంలో దివ్యాంగుల ఆశాకిరణం, యువనేత, జనసైనికులు, రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి సి నాగరాజు అన్న గారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు... జరపడం జరిగింది... ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఎస్సోల్ల విశ్వనాథ్, ఎర్రిస్వామి, నర్సింహులు, వీరేష్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.


నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

# పగిలిన తాగునీటి పైపులైన్

**వృథాగా రోడ్డు పాలవుతున్న తాగునీరు ..**
**పట్టించుకోని పంచాయతీ సిబ్బంది..**


పైపు తెగిపోయిన చోటే నీరు పట్టుకొంటున్న దృశ్యం

**పెద్దకడబూరు, అక్టోబర్ 17 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో శ్రీ నరసింహ స్వామి ఆలయం వద్ద తాగునీటి పైపు తెగిపోయినా గ్రామ సర్పంచ్ మాల బసమ్మ, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో పైపు తెగిపోయిన చోటే బిందెలకు తాగునీరు పట్టుకెళ్లుతున్నారు. పైపు తెగిపోయి వృథాగా తాగునీరు రోడ్డు పాలవుతున్నా గ్రామ పంచాయతీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. నరసింహ స్వామి దేవాలయం వద్ద తాగునీటి పైపు తెగిపోయి మూడు వారాలు కావడంతో దిగువున ఉన్న కాలనీవాసులకు తాగునీరు అందక అవస్థలు పడుతున్నారు. ఈ విషయం గ్రామ సర్పంచ్ కు, పంచాయతీ సెక్రెటరీకి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆ కాలనీవాసులు శుక్రవారం విలేకరుల ముందు వాపోయారు. అంతేకాకుండా తాగునీటి పైపు తెగిపోయి నీరు రోడ్డు మీద ప్రవహించడంతో కాలినడక వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ స్పందించి తెగిపోయిన పైపుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.


వృథాగా రహదారిపై ప్రవహిస్తున్న తాగునీరు


బిజెపి రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది పురుషోత్తమ రెడ్డిని సన్మానిస్తున్న గురురాజ్ దేశాయ్

# నందవరం వచ్చిన బిజెపి రాష్ట్ర నాయకులు పురుషోత్తమ రెడ్డి

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 17:**
బిజెపి రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది పురుషోత్తమ రెడ్డి శుక్రవారం నందవరం వచ్చారు. ఈ సందర్భంగా నందవరం బిజెపి కార్యలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దేశాయ్ నెట్వర్క్ అధినేత, బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్ పురుశోత్తమ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమస్యల పరిష్కరంపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎల్‌సి చైర్మన్, మాజి సర్పంచు రామన్న గౌడు, బిజెపి ఎస్‌సి మోర్చా మాజీ అద్యక్షుడు కె శివ, దేశాయ్ యూత్ సభ్యులు , బిజెపి కార్యాకర్తలు పాల్గొన్నారు.


బిజెపి రాష్ట్ర నాయకులు, హైకోర్టు న్యాయవాది పురుషోత్తమ రెడ్డితో చర్చిస్తున్న గురురాజ్ దేశాయ్



కంబళదిన్నె గ్రామ రహదారిలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

# కంబళదిన్నె- ఎమ్మిగనూరుకు రోడ్డు వేయాలి

**సీపీఐ రాస్తారోకో**

**పెద్దకడబూరు, అక్టోబర్ 17 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె నుంచి ఎమ్మిగనూరుకు రోడ్డు వేయాలంటూ శుక్రవారం కంబళదిన్నె గ్రామ రహదారిలో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి చంద్ర, తిక్కన్నలు మాట్లాడుతూ కంబళదిన్నె నుంచి ఎమ్మిగనూరుకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందన్నారు. దీంతో గర్భిణులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రోడ్డు సరిగ్గా లేనందున పలుమార్లు ప్రమాదాలు సంభవించి అనేక మంది గాయాలపాలయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్నా రోడ్లు వేయడంలో ఘోరంగా విఫలమయిందన్నారు. ఇన్ చార్జ్ కమీషన్లు అడగడానికి ముందు ఉంటారు గానీ రోడ్లు వేయడంలో వెనుకబడి ఉంటారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే కంబళదిన్నె నుంచి ఎమ్మిగనూరు వరకు రోడ్డు వేయాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాము, బడేసాహేబ్, హుస్సేన్ సాబ్, హాజీ వలి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్

# ఆడపిల్లను రక్షిద్దాం - ఆడపిల్లను చదివిద్దాం

**కోసిగి, అక్టోబర్ 17:**
ఆడపిల్లలను రక్షించి బాగా చదివించడం తల్లిదండ్రుల యొక్క బాధ్యత అని ఐసీడీఎస్ కోసిగి మండలం సూపర్వైజర్లు క్యాథయిని ,భాగ్యలక్ష్మి అన్నారు. కోసిగి లోని కెజిబివి పాఠశాలలో శుక్రవారం నాడు 11వ అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో లింగ వివక్షత ఎక్కువగా ఉందని ఆడపిల్లలు అంటే తక్కువుగా చూస్తున్నారని వివక్షత చూపకుండా ఆడ, మగ పిల్లలను సమానంగా చూస్తూ సమానంగా పెంచాలని సూచించారు.సమాజంలోని ఆడపిల్లలు మనం ఎవరికి తక్కువ కాదంటూ అన్ని రంగాలలో ముందుకు దూసుకెళ్లాలని వారు


బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

అన్నారు.ఆడపిల్లల చదువు అవణికి వెలుగు అన్నట్లుగా ఆడపిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.ఇంకా నేటి సమాజంలో ఇంకా కొంతమంది ఆడపిల్లలను పురిటి లో బృణ హత్యలు చేస్తున్నా రని, చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేసి వారి ఆరోగ్య వినాశనానికి కారణమౌతూ వారి భవిష్యత్ ను చీకటి మయం చేస్తున్నారని వారు అన్నారు.కనుక ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఆడపిల్లను రక్షించి, బాగా చదివించాలని కోరారు. అమ్మాయిగా పుట్టడం అవమానం కాదు, గౌరవానికి చిహ్నామన్నారు.అనంతరం పాపను చదివించు %-% దేశ భవిష్యత్తు వెలిగించు' అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ ష భానా అజ్మీన్ ,సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు


కిశోర బాలికలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**అమరాపురం. అక్టోబర్ 17:**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ అశోక్ అన్నారు. ఐకెపి కార్యాలయంలో శుక్రవారం సచివాలయ సిబ్బందికి కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్య దేవానాయక్, ఏపీఎం ముత్యాలప్ప అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ అశోక్, బ్యాంక్ మేనేజర్ సూర్య దేవా నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముద్ర ,పి. యం. ఈ. జి.. పి, పి.ఎం. ఎఫ్. ఎం. ఈ. ప్రధానమంత్రి ఇన్సూరెన్స్, శ్రీనిధి, సి.ఐ.ఎఫ్. తదితర పథకాలను వ్యాపారస్తులకు. రైతులకు వీటిపై అవగాహన కల్పించాలని , ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆయా గ్రామాలలో ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. .


మాట్లాడుతున్న కెనరా బ్యాంక్ కోఆర్డినేటర్ అశోక్



కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్య దేవా నాయక్ ఐకెపి ఏపిఎం ముత్యాలప్ప. పాల్గొన్న సచివాలయ సిబ్బంది



ఎద్దుల రామలక్ష్మమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

# ఎద్దుల రామలక్ష్మమ్మ 8వ వర్ధంతి

**బద్వేల్, అక్టోబర్ 17:**
బద్వేల్ పట్టణంలోని బద్వేల్ యూనిట్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి భార్య, పాలకొలను సుబ్బలక్ష్మమ్మ తల్లి జ్ఞాపకార్థం ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఎద్దుల రామలక్ష్మమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా అందరూ కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం ఆత్మ శాంతికి రెండు నిమిషాల పాటు మౌనాన్ని పాటించారు ఆమె ఎల్లప్పుడూ చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రేమానురాగాలతో కుటుంబాన్ని ఏకతాటిపై ఉంచి మా ఉన్నతిథిక కృషి చేశారన్నారు. ఆమె మాతృ స్నేహం త్యాగం మా కుటుంబానికి శాశ్వత ప్రేరణగా ఈ నిలుస్తుందన్నారు ఆమె జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా హృదయాలలో నిలిచిపోయి ఉంటాయని అన్నారు ఇప్పటికీ ఆమె అడుగుజాడల్లోనే మా కుటుంబం మొత్తం నడుస్తుందని అన్నారు అనంతరం మధ్యాహ్నం ఆమె జ్ఞాపకార్థంగా భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ ముని రెడ్డి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం కోశాధికారి నగేష్ ఉపాధ్యక్షులు తుపాకుల నారాయణ రాష్ట్రపతి అవార్డు గ్రహీత గానుగపెంట హనుమంతరావుబద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి బ్రహ్మయ్య గౌరవ సలహాదారు పుల్లమరాజు, కోశాధికారి గంగన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

# పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించండి

**బద్వేలు, అక్టోబర్ 17:**
ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమ బాట పట్టి దీక్షలకు సిద్ధమని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. రామమూర్తి నాయుడు ,ఉపాధ్యక్షులు తుపాకుల నారాయణ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉండేలా నాగముని రెడ్డి, కోశాధికారి నాగేష్, గౌరవాధ్యక్షులు విద్వాన్, డాక్టర్, గానుగపెంట హనుమంతరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం బద్వేలు పెన్షనర్స్ సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. రామమూర్తి నాయుడు మాట్లాడుతూ, 2018 జూలై నుండి డి. ఆర్, 11వ పిఆర్సి అరియర్స్, నాలుగు డి.ఏ.ల అరియర్స్ తక్షణం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెన్షనర్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ, కాలయాపన చేస్తోందన్నారు. ధర్నాలు ,నిరసనలు చేపట్టినా చలనం లేదన్నారు .తక్షణం స్పందించి , పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని హెచ్చరించారు.



# చౌకధరల దుకాణాల్లో కందిపప్పు కరువాయే..

**అట్లూరు, సెప్టెంబర్ 17:**
ప్రభుత్వం చౌకధరల దుకాణాల్లో నిత్యావసర సరుకులు పేదలకందిస్తామనన కూటమి ప్రభుత్వం మాటలకే పరిమిత మైంది. దుకాణాల్లో నిత్యావసర సరుకులు అందించకుండా పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించింది. కనీసం దసరా, దీపావళి, పండుగకైనా కంది పప్పు, నిత్యావసర సరుకులు రేషన్ కార్డుదారులకు కందిపప్పుతో పాటు పామాయిల్, గోధుమపిండి, రాగులు, జొన్నలు, పంపిణీ చేయాలని ఆలోచన క్షేత్రస్థాయిలో కార్యాచరణకు నోచు కోవడం లేదు. రేషన్ దుకాణాల దగ్గరకెళ్లే సరికి ఆశతో ఎదురు చూస్తున్న పేదలకు నోట్లో వెలక్కాయపడింది. చౌక దుకాణాల్లో చక్కెర కూడా అరకిలో మాత్రమే పంపిణీ చేస్తే పండుగలకు ఏమాత్రం సరిపోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వచ్చే నెల నుండి ప్రభుత్వం పేదలకు నిత్యావసర సరుకులు చౌక దుకాణాలోనే అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలు విచారకరం

## ప్రొద్దుటూరు ప్రింట్. ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల నిరసన

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 17:**
జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని ప్రొద్దుటూరు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం ఓ పత్రికా ఎడిటర్‌కు ప్రభుత్వ ఆదేశాల మేరకు నోటీసులు ద్వారా పోలీసులు వేదించడం, తనిఖీల పేరుతో ఇబ్బంది పెట్టడానికి నిరసనగా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పత్రికా స్వేచ్ఛపై దాడిని ఖండిస్తున్నామని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాల్లని నినాదాలు చేశారు. ప్రజా



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రజా సంఘాల నాయకులు, విలేకరులు

సంఘాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు పత్రికా కార్యాలయాలపై దాడులు, విలేకరులను విచారణ పేరుతో, పార్టీని అంటకట్టి ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. విలేకరుల పై దాడులు సరికాదని స్పష్టం చేశారు. విలేకరి తన వృత్తిధర్మం పాటిస్తారని అంతమాత్రాన వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. గతంలో విలేకరులను హత్య కూడా చేశారని, ప్రస్తుతం ఈ విధంగా వేదిస్తున్నారని, ఇలాంటి తరుణాల్లో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఖండించాలని డిమాండ్ చేశారు. నిజాలను ప్రజలకు తెలపే విలేకరుల పై దాడులు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన విద్యార్థుల ఆటల పోటీలు

**ముద్దనూరు, అక్టోబర్ 17 :**
మండల పరిధిలోని ఉప్పలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా పరిషత్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొదటి రోజున అథ్లెటిక్స్ లో భాగంగా రన్నింగ్, షాట్ పుట్, జావలిన్ త్రో లాంగ్ జంప్ హై జంప్ తదితర



ఖోఖో పోటీ నిర్వహిస్తున్న దృశ్యం



విజేతలకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు

క్రీడలు నిర్వహించారు. రెండో రోజు గేమ్స్‌లో భాగంగా ఖోఖో, కబడ్డీ వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ , చెస్ పోటీలు నిర్వహించారు అనంతరం గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ నాగేశ్వర్ నాయక్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రఘురాం యాదవ్, తదితర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉప్పలూరు సర్పంచ్ గంగయ్య గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ బస్సుయాత్ర విజయవంతం చేయండి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 17:**
జిల్లాలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా సహాయ కార్యదర్శి బత్తల పీటర్ పిలుపునిచ్చారు. ఈ నెల 22 నుండి నవంబర్ 12 వరకు జరగనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అద్వర్యంలో శుక్రవారం పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం పీటర్ మాట్లాడుతూ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య ఎడారి ద్రాక్షలా మారిందని అన్నారు. జిల్లాలోని ప్రధాన మండలాలు నియోజకవర్గ కేంద్రాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ప్రభుత్వ ఐటీఐ లేదా ప్రైవేట్ కళాశాలలలో చదువుతున్నారని, వేల రూపాయలు చెల్లిస్తున్నారని వివరించారు. అనేక పోరాటాల తర్వాత సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లు, పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరంగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత పెరుగుతుండటం వాస్తవం అన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కాకపోవడంతో డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు సమస్యల కోసం బస్సు యాత్ర కొనసాగిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ప్రొద్దుటూరు సంయుక్త కార్యదర్శి నాని, ధనుష్, స్టెఫిన్, తౌసిఫ్ తధితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ.. ఎమ్మార్పీఎస్ నాయకులు ..

**ముద్దనూరు, అక్టోబర్ 17:**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించి రిమాండ్‌కు పంపాలని దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థల నాయకులు అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రమణయ్య మాదిగ వినోద్ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ గంగరాజు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు డిప్యూటీ తహసీల్దార్ వరద కిషోర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తులతో విచారణ జరిపి వారిపై కేసు నమోదు చేసి శిక్షించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య,



ర్యాలీ, వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కళ్యాణ్, అనిల్ కుమార్, పరశురాముడు, రమణ, సురేంద్ర, మల్లికార్జున, శీను, సంజీవ్ , చంద్రశేఖర్, రాఘవ, అంజి, మునయ్య పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడికి నిరసన

**చాపాడు, అక్టోబర్ 17:**
సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం చాపాడులో నిరసన కార్యక్రమం చేపట్టారు. చాపాడు ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం చాపాడు తాసిల్దార్ కి వినతిపత్రం




చాపాడులో నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తహశీల్దార్ కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

అందజేశారు.ఈ కార్యక్రమం చాపాడు మండల అధ్యక్షులు రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు జంపంగి జయచంద్ర మాదిగ, మైదుకూరు అధ్యకుడు జీవన్ మాదిగ, మాదూరు గ్రామ అధ్యక్షుడు ఆవుల శ్రీను, కళ్యాణ్ , ప్రవీణ్,శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన

## దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ చైర్మన్ లోతేటి శివశంకర్ ..

**దువ్వూరు, అక్టోబర్ 17:**
మండల పరిధిలోని దువ్వూరు జగనన్న కాలనీ సమీపంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థ చైర్మన్ శ్రీ లోతేటి శివశంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో వివిధ మండలాల్లో 120 ప్రాంతాలలో సోలార్ విద్యుత్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు దువ్వూరులో 5 మెగావాట్ లతో మేఘా కంపెనీ వారు చేపడుతున్న పీఎం కుసుం సోలార్ విద్యుత్ ప్లాంట్ పనులును తర్వగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా రైతులకు నాణ్యమైన నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరెడ్డి, ఎస్ ఈ రమణ, ఈఈ లు, లక్ష్మీపతి, నాగరాజు, డి ఈ లు, శ్రీకాంత్, శివ భాస్కర్, ఏఈ లు రాజకుమార్, రామభద్రయ్య, హరి, విఆర్వో జహీరుద్దీన్ సర్వేర్ టిడిపి మండల కన్వీనర్ బో రెడ్డి వెంకటరమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



సోలార్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ లోతేటి శివశంకర్

# గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

## ఎంపీడీవో సుబ్బారెడ్డి..

**దువ్వూరు, అక్టోబర్ 17:**
మండల ఎంపీడీవో సభా భవనంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలనకు సంబంధించి అన్ని విషయాల గురించి కచ్చితంగా డేటాను సేకరించడం, దానిని ఆన్లైన్‌లో నమోదు చేయడం పై అవగాహన కల్పించడమైనది. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పంచాయతీని అభివృద్ధి ఎలా చేయాలో అని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2017 – 2030 ఫ్యూచర్ లో అభివృద్ధి చెందాలని ఉన్నతాధికారులు తెలియజేశారని వారు గుర్తు చేశారు. కావున పంచాయతీలను అభివృద్ధి పై ముందుకు తీసుకెళ్లే దశలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు సూచించారు . ఈ కార్యక్రమంలో దువ్వూరు సర్పంచ్ దండు చెన్నరాయుడు,పరిపాలనాధికారి గోసుల వీరారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమార్, ఏపీవో లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.



శిక్షణ శిబిరంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

# జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ ..

**అట్లూరు, అక్టోబర్ 17:**
సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని అందుకోసం సుప్రీం కోర్టులో ప్రజాస్వామికవాదులుగా గుర్తించబడ్డ సినియర్ జడ్జిలతో విచారణ చేయించాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని శుక్రవారం అట్లూరు మండలం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శిరీష కి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండూరు వేణుగోపాల్ మరియు ఎం ఎస్ పి అధ్యక్షుడు చాట్ల జయన్న చేతుల మీదుగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో అట్లూరు సర్పంచ్ భర్త అట్లూరు సుబ్బారాయుడు, వరికుంట గోపాలయ్య, గంపలు మునెయ్య, గొల్లపల్లి జయరాములు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకోవాలి

## ఎంపీడీవో రాధాకృష్ణ వేణి..

**ముద్దనూరు, అక్టోబర్ 17 :**
మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు సర్పంచులు సమన్వయంతో పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఆదాయ వనరులను అన్వేషించాలని ఎంపీడీవో రాధాకృష్ణ వేణి పేర్కొన్నారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశానుసారం పంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు సర్పంచ్ లకు సచివాలయాల డిజిటల్ ఆపరేటర్లకు ఇంజనీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ముందుగా పంచాయతీలు అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి పంచాయతీలో ఇంటి పన్ను వసూలు చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. కొత్తగా గృహాలు నిర్మించుకోవాలంటే పంచాయతీ అనుమతులు తప్పనిసరిగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు భాగస్వాములు అయ్యేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు మేజర్ పంచాయతీ సెక్రెటరీ నరసింహులు, కరిమున్నీసా, సచివాలయ సెక్రటరీ భాగ్యమ్మ, అన్ని సచివాలయాల సెక్రటరీ లు డిజిటల్ ఆపరేటర్లు ఇంజనీర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపిఇఓ రాధాకృష్ణవేణి

## 3న రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

**నెల్లూరు, అక్టోబర్ 17 :**
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ 3వ తేదీ రాష్ట్రవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అందులో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు బూసి సురేష్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలని తదితర సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల యూనియన్ రాష్ట్రవ్యాప్త సమ్మెను పిలుపునిచ్చినట్లు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


మున్సిపల్ మేనేజర్‌కు సమ్మె నోటీసును అందజేసిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

## న్యాయమూర్తిపై దాడి రాజ్యాంగంపై దాడే

### ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నిరసన ర్యాలీ..

**నెల్లూరు, అక్టోబర్ 17:**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ మీద జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం రాపూరులో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి మండల నాయకులు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకుల సూచనల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ మీద జరిగిన దాడిని ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ రాపూరు ఎమ్మా ర్పీఎస్, ఎంఎన్ పి నాయకులు నిరసన ర్యాలీ నిర్విస్తూ దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అలాగే ఆ జరిగిన పరిస్థితు లు యొక్క వాస్తవాన్ని అర్థం చేసు కొని ఎవరైతే దానికి పాల్పడ్డారు వారి మీద కఠిన చర్యలు తీసుకునే దాకా ఎంఆర్పిఎస్ నిద్రపోదని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయుట కు ఎప్పుడూ వెనకడుగు తీయదని తెలియజేశారు. ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ గవాయ్ దళితుడు అవ్వడం వల్ల ఆయన మీద జరిగి న దాడి అనాగరికమైన చర్యని ఒక దౌర్భాగ్యమని ఒక దాష్టికానికి దారి తీస్తుందని తెలిపారు.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవా యి పై జరిగినటువంటి దాడి నీ ఖం డిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మం డల టౌన్ నాయకులు రాపూరు ఎమ్మార్వో వినతి పత్రాన్ని అందజే శారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు పచ్చి గళ్ళ ప్రేమ్ కుమార్ మాదిగ ఎంఎస్పీ మం డల అధ్యక్షులు నిప్పట్లపల్లి రత్న య్య మాదిగ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బక్కా శివశంకర్ మాదిగ ఎంఆర్పిఎస్ ప్రచార కార్యదర్శి నిప్ప ట్లపల్లి పెంచల ప్రసాద్ మాదిగ ఎం ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ చింత కుంట శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదూరి దేవరాజ్ మాదిగ, అధికార ప్రతినిధి పెంచల య్య మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిగల వెంకటరమణ మాదిగ , ఎంఎస్పి సహాయ కార్యదర్శి శ్రీరా ములు మాదిగ, కూనిపోగు అంక య్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎ స్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెల్లూరు జిల్లా ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు

## మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై కమిషనర్‌కు సమ్మె నోటీస్ అందజేత

**నెల్లూరు, అక్టోబర్ 17:**
ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ నవంబర్ మూడో తేదీన ప్రారంభమయ్యే నిరవధిక సమ్మెలో భాగంగా మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ టౌన్ కార్యదర్శి బెల్లంకొండ హజరత్తయ్య మాట్లాడుతూ నవంబర్ మూడవ తేదీన ప్రారంభమయ్యే నిరవధిక సమ్మె ముఖ్య ఉద్దేశం మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తూ మరణించిన స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఔట్సోర్సింగ్ విధానంలో వెంటనే తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికులకు సంబంధించి డి ఏ ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ,అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం 12వ పి.ఆర్.సి ప్రకటించి ఐర్ 30 శాతంఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయడమే ఈ నిరవధిక సమ్మె ముఖ్య ఉద్దేశమని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి టౌన్ కార్యదర్శి బెల్లంకొండ హాజరత్తయ్య, ప్రచార కార్యదర్శి దొమ్మరాజు వాసు,నాగేంద్ర, ట్రెజరర్ ఎం.చెంచయ్య, షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్, నాయకులు

## సమాజ సేవలో సంపన్నులు భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 17:**
ప్రజాసేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని, సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో రెడ్డి ల్యాబ్స్ వారు అందచేసిన ఫిజియోథెరఫి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఇందుకూరు పేట ప్రభుత్వ హాస్పిటల్ కు అత్యాధునిక వైద్య పరికరాలు అందచేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియచేసారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించాలని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో విపిఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. విపిఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిథిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపి వేమిరెడ్డి సహకారంతో 3 కోట్ల 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ఇందుకూరు పేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మి, ఎమ్మార్వో గోపి కృష్ణ,ఎంపీడీవో నాగేంద్ర బాబు, ఇందుకూరుపేట సిహెచ్సి సూపర్ ఇండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి,చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి,సూదలగుంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.


మెడికల్ ఎక్విప్మెంట్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## జీఎస్టీ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

### సమాజంలో ప్రతి వర్గానికి జీఎస్టీతో లాభం.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు,అక్టోబర్ 17 :**
జీఎస్టీ 2.0 సంస్కరణలతో పన్నుల విధానం సులభతరమై ప్రజలకు ప్రత్యక్ష లాభాలు పెరిగి వ్యాపారులపై పన్నుల భారం తగ్గిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలో ఆమె వ్యాపారస్థులు , రైతులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్ల పై 12 శాతం వున్న జీఎస్టీ 5 శాతానికి తగ్గడంతో వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరిగిందన్నారు. హార్వెస్టర్, రోటావేటర్ లాంటి వ్యవసాయ పరికరాలు, ఫర్టిలైజర్సు, పురుగు మందులపై గతంలో 12 నుంచి 18 శాతం వున్న జీఎస్టీ ఇప్పుడు 5 శాతానికి తగ్గడంతో రైంతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రొయ్యల సాగుకు అవసరమైన డీజిల్ ఇంజన్లు, ఏరియేటర్లు,స్పింక్లర్ల పై 12 శాతం వున్న జీఎస్టీ 5 శాతానికి తగ్గిందన్నారు.


ధరల తగ్గింపు గురించి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివరిస్తున్న దువ్వూరు కళ్యాణ్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

చేపల, రొయ్యల చెరువుల్లో నీటి నాణ్యతకు ఉపయోగించే అమ్మోనియా వంటి రసాయనాలు ఇతర మినరల్స్ పై వున్న 12 శాతం జిఎస్టిని 5 శాతానికి తగ్గించి ఆక్వా రంగానికి అండగా నిలిచారన్నారు. ఆక్వా కల్చర్ కు చెందిన చాలా ఇన్‌పుట్స్ పై 12 వున్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించి ఆక్వా రంగాన్ని ఆదుకున్న ప్రధాని మోడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. ఉప్పు, పప్పు, సబ్బులు, షాంపూలు, పేస్టులు తదితర నిత్యావసర సరకుల ధరలు తగ్గడంతో పేద, మధ్య తరగతి వర్గాల నెల వారి బడ్జెట్ లో నెలకు 3 నుంచి 5 వేల రూపాయలు అదా అవుతాయన్నారు. జిఎస్టి 2.0 సంస్కరణల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి మేలు జరిగిందన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. జడ్పీ వైస్ చైర్మన్ విజయ లక్ష్మి, జీఎస్టీ కావలి జోన్ అధికారి జ్యోతి, తహాశీల్దారు గోపి కృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర, ఇందుకూరుపేట టిడిపి అధ్యక్షులు పవన్ కుమార్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి. రవీంద్ర రెడ్డి,సూదలగుంట నాగార్జున,బాబు, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి,జనసేన నాయకులు గుడి. హరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కుష్టువ్యాధి నిర్మూలనకు అంతాకలిసి కృషి

### కలెక్టర్ హిమాన్సు శుక్లా..

**నెల్లూరు, అక్టోబర్ 17:**
జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. కుష్టు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికిగాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్టువ్యాధినిపూర్తిగానిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడు తున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో కుష్టు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, అనుమానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ కుష్టు రహిత జిల్లా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంనకు సంబంధించిన వాల్ పోస్టర్లు లను డి యం హెచ్ ఓ సుజాత ఇతర అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ సుజాత, జిల్లా టిబి నిర్ములన అధికారి ఖాదర్ వలి,డి ఈ ఓ బాలాజీ రావు,ఐ సి డి యస్ పిడి హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డి డి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.


కుష్టి వ్యాధి నిర్మూలన వాల్ పోస్టర్లను

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

### వెంకటగిరిలో కోటి సంతకాల సేకరణ.. వైకాపా జిల్లా అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 17:**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. వెంకటగిరిలో వెంకటగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డితెచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పూర్తి చేయలేమని ప్రైవేటు సంస్థలకు అప్పజెబుతుంది అని అన్నారు.- కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితిలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు, వాటికి అనుసంధానంగా ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నెలకొల్పాలని జగన్మోహన్ రెడ్డి భావించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకొని వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి, గ్రామ పరిధిలోనే వైద్య సేవలు అందించారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా విస్మరించిందని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు అని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసి, సొమ్ము చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు అని అన్నారు. చంద్రబాబు కోట్ల రూపాయల విలువ చేసే మెడికల్ కళాశాలల భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నాడు అని తెలిపారు- చంద్రబాబు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక రకాల నిరసన, పోరాట కార్యక్రమాలు చేపట్టిందని స్పష్టం చేశారు. చంద్రబాబు అబద్ధాలకు, అన్యాయాలకు, అక్రమాలకు నిలువెత్తు రూపం అని అన్నారు.
రెడ్ బుక్ కక్ష సాధింపులలో భాగంగానే జోగి రమేష్ పేరును నకిలీ మద్యం కేసులో తీసుకొని వస్తున్నారు అని తెలిపారు.


వైఎస్ఆర్సిపి కోటి సంతకాల కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

చంద్రబాబు సొంత జిల్లాలో ప్రభుత్వ ప్రోత్సాహం లేకుండా, నకిలీ మద్యం తయారీ జరుగుతుందా! అని ప్రజల్లో పలు అనుమానాలు కలుగుతున్నాయి అని అన్నారు. రాష్ట్రంలో బయటపడిన నకిలీ మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్రధారులు అందరూ తెలుగుదేశం పార్టీ నాయకులే ఉన్నారని,కూటమి ప్రభుత్వంలో జరిగిన నకిలీ మద్యం కేసును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఆపాదించడం, ఆకాశం మీద ఉమ్మేస్తే తిరిగి తన మీదే పడుతుందన్న విషయం చంద్రబాబుకు గ్రహించాలి అని తెలిపారు. నకిలీ మద్యంపై సిబిఐ విచారణ వేయించే దమ్ము చంద్రబాబుకు లేదు అని పేర్కొన్నారు. నకిలీ మద్యం పై కథనాలు ప్రచురించే సాక్షి పత్రిక పై పోలీసులను ఉపయోగించి కక్ష సాధింపులకు చంద్రబాబు పూనుకున్నాడు అనివిమర్శించారు. రాష్ట్రంలో పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కూటమి నేతలు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు అని అన్నారు.
కూటమినేతల్లో వాటాల్లో తేడా రావడంతో నెల్లూరు జిల్లా రేషన్ బియ్యం మాఫియా బయటపడిందని,రేషన్ బియ్యం మాఫియాను అరికట్టాల్సిన మంత్రి నారాయణ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే జీరో చేసేస్తామని బెదిరించడం దారుణం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విషయంలో బాధ్యతగా వ్యవహరించడం లేదు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో జూన్ 2024 నుండి సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తానని మొదటి ఏడాది ఎగ్గొట్టాడు అని విమర్శించారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అరకొరగా అమలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నాడు అని తెలిపారు. రాష్ట్రంలో లబ్ధిదారులు పథకాలు అందక, అర్జీలు ఇస్తూ, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని,చంద్రబాబు పి4 కార్యక్రమం ఒక బూటకం అని తెలిపారు. చంద్రబాబు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని అధికారంలోకి వచ్చి, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా స్కిల్ డెవలప్మెంట్ పేరిట మోసం చేస్తున్నాడు అని అన్నారు.
చంద్రబాబు అవాస్తవాలను వాస్తవాలుగా ప్రచారం చేసుకోవడంలో దిట్ట అని, కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి, జైల్లో పెట్టించినంతమాత్రాన తగ్గే ప్రసక్తే ఉండదు అని తెలిపారు. కూటమి ప్రభుత్వపు వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటాం, ప్రజల పక్షాన నిలబడుతాం అని స్పష్టం చేశారు. శాసనసభ్యులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులను తీసుకొని వచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచిన వ్యక్తి మహానుభావుడు నేదురుమల్లి జనార్దన్ రెడ్డి అని కొనియాడారు. జగనన్న ఆశీస్సులతో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేస్తున్న నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.


కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు నాయకులు తదితరులు

## ప్రతి చెరువుకు హంద్రీనీవా నీరు అందిస్తాం- ఎమ్మెల్యే సునీత

**అనంతపురం రూరల్, అక్టోబర్ 17:**
గత వైసీపీ ప్రభుత్వంలో హంద్రీనీవా ద్వారా ఒక్క చెరువుకైనా అదనంగా నీరు అందించారా అంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రశ్నించారు. రాప్తాడు మండలం యర్రగుంట గ్రామం సమీపంలో హంద్రీ - నీవా నీటితో పొంగి పొర్లుతున్న చెక్ డ్యాంను ఆమె పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు. పండమేరు వాగు ద్వారా అనంతపురం చెరువుకు వెళ్తున్న సాగునీటిని పరిశీలించారు. వాగు మధ్యలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏమైనా ఉన్నాయా అన్నది ఆరా తీశారు. అలాగే ఎక్కడా నీటి వృథా కాకుండా చూడాలన్నారు. ఎక్కడైన నీటి వృథా జరుగుతోంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి చెరువుకు నీరు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. హంద్రీనీవా నీటిని కుప్పానికి తీసుకెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని.. అదే నిజమైతే ఇప్పుడు చెరువులకు నీళ్లు ఎలా వస్తున్నాయని నిలదీశారు. రైతులు ఎవరూ ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని అన్నారు.


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**నెల్లూరు, అక్టోబర్ 17 :**
ఆవాజ్ బుచ్చిరెడ్డిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దామరమడుగులోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా 8,9,10 విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 72 మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఓ వెంకటేశ్వర్రావు ,ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఖాదర్ సా, షేక్ రసూల్,మదన్ మోహన్, రమాదేవి,పద్మ వతి, మల్లీ కార్జున, అక్బర్ వారి పర్యవేక్షణ లో వ్యాసరచన పోటీలో నిర్వహించడం జరిగింది. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, మండల కార్యదర్శి షేక్ మునీర్,మండల ఉపాధ్యక్షులు షేక్ జానీ బాషా, సహాయ కార్యదర్శి షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్

## గూడూరులో అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చలు

### ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్..

**గూడూరు, అక్టోబర్ 17 :**
గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై మెల్యే పాశం సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ రావును కలిసిన ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ను కలిసి చర్చించారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ ప్రసాద్ రెడ్డి

## ఎక్సైజ్ సురక్ష యాప్‌తో గుట్టు రట్టు

### ఎక్సైజ్ సీఐ జీ.వి .ప్రసాద్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 17 :**
తోటపల్లి గూడూరు మండలంలోని మద్యం షాపులపై ఉన్న అపోహలను తొలగించడానికి సురక్ష యాప్ ద్వారా గుట్టు ,రట్టు చేయవచ్చని ఎక్సైజ్ సీఐ జీ .వి .ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ సీఐ విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ కమిషనర్ మరియు ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు సురక్ష యాప్ పై ,ప్రజలలో అవగాహన కల్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు .కల్తీ మద్యం పై ఉక్కు పాదం మోపడమే ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజలు కొనుగోలు చేస్తున్న బాటిల్ పై స్కాన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అని డౌన్లోడ్ చేయొచ్చన్నారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేయాలని తెలిపారు .దీని ద్వారా నకిలీ మద్యాన్ని, సారాయిని పూర్తిస్థాయిలో నిరోధించవచ్చని తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మిన 9440902526 ఫిర్యాదు అందించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పల్లె నివాసానికి అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనంతపురం రూరల్, అక్టోబర్ 17:**
తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి, ఆయన కోడలు డాక్టర్ ఎన్ సుగుణారెడ్డి అనంతపురంలోని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. పల్లె నివాసానికి విచ్చేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి,ఆయన కోడలు డాక్టర్ సుగుణారెడ్డిని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. తమ నివాసానికి విచ్చేసిన వారిని పల్లె కుటుంబ సభ్యులు పుష్ప గుచ్ఛం అందించి నివాసానికి ఆహ్వానించారు. అక్కడే అల్పాహారం తీసుకుని రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులు ,పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి పై చర్చించారు. విద్యా అభివృద్ధి , కళాశాలల పురోగతిపై కలశాల చైర్మెన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి తో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పల్లె నివాసానికి విచ్చేసిన ఎన్ ఆర్ ఐ పురుషోత్తం, ఎలక్ట్రికల్ డీ ఈ రవిశంకర్ ,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిశారు.

# డిజిటల్ భవిష్యత్తు వైపు పాతపట్నం మోడల్ స్కూల్ విద్యార్థుల పయనం

## పారిశ్రామిక సందర్శనలో ఐటీ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అవగాహన..

**పాతపట్నం, అక్టోబర్ 17:**
విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, వృత్తి అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర శిక్షా కార్యక్రమం కింద పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇస్తోంది. ఈ దిశగా పాతపట్నం పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల విద్యార్థులు సాంకేతిక ప్రపంచాన్ని దగ్గరగా అనుభవించే అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా 11, 12వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పారిశ్రామిక సందర్శన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రముఖ ఐటీ నైపుణ్యాభివృద్ధి సంస్థ బ్రైట్ వే టెక్నాలజీస్ను సందర్శించారు. సంస్థ విభాగాధిపతి దినేష్ కుమార్ విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించి, ఆధునిక కంప్యూటర్ సాంకేతికత, సాఫ్ట్వేర్ రంగం విభాగాలు, వాటి ప్రాముఖ్యతపై విపులంగా వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఐటీ పరిజ్ఞానం అవసరాన్ని స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థులు పైతాన్, జావా, సి, సింం, డేటా ప్రాసెసింగ్, నెట్వర్క్ మేనేజ్మెంట్, ఆఫీస్ ఆటోమేషన్ వంటి విభాగాలపై ప్రత్యక్ష ప్రాక్టికల్ అనుభవం పొందారు. చిన్న ప్రయోగాత్మక కార్యక్రమాల ద్వారా వారు స్వయంగా కంప్యూటర్ పైన పని చేసి, డిజిటల్ టూల్స్ వినియోగ పద్ధతులు నేర్చుకున్నారు. ఈ సందర్శనతో విద్యార్థులు భవిష్యత్తులో ఐటీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలు, వృత్తి విద్య ప్రాధాన్యం, సాంకేతిక నైపుణ్యాల విలువ గురించి స్పష్టత పొందారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను ఉపాధ్యాయులు, నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.
ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ కె.వి. రత్న కుమారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఐటీ వృత్తి విద్య ఉపాధ్యాయులు వై. నరేష్ కుమార్, ఆటోమోటివ్ వృత్తి విద్య ఉపాధ్యాయులు నల్ల రాంప్రసాద్ పర్యవేక్షణలో మొత్తం 93 మంది విద్యార్థులు ఈ పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. వృత్తి విద్యపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచే ప్రయత్నం ఈ సందర్శనతో ఫలవంతంగా మారిందని ఉపాధ్యాయులు తెలిపారు. భవిష్యత్తులో ఇతర రంగాలపై కూడా ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్లు నిర్వహించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు. డిజిటల్ యుగం వైపు వేగంగా సాగుతున్న ఈ కాలంలో, పాతపట్నం మోడల్ స్కూల్ విద్యార్థుల ఈ ప్రయాణం వారికి భవిష్యత్తు కెరీర్లో బలమైన పునాది వేస్తుందని చెప్పవచ్చు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, వృత్తి అవగాహన, సాంకేతిక ఆత్మవిశ్వాసం పెంచడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.



అమర జ్యోతి స్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కోర్స్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న దృశ్యం



అమర జ్యోతి స్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కోర్స్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న దృశ్యం

# ఇసుక బస్తాలతో వంశధార నదికి మెట్లు

## యువత శ్రమదానానికి అభినందనలు ..

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 17:**
లక్ష్మీ నర్సు పేట గ్రామం బంగారమ్మ తల్లి గ్రామ దేవత రహదారిలో శుక్రవారం పడవ రేవు వద్ద వంశధార నదీ కి మెట్లు యువకులు శ్రమదానం తో ఏర్పాటు చేశారు. ప్రతీ ఏడాది నదీ నీటి ప్రవాహానికి తీరం కోతకు గురి అవుతుండటం పడవ ప్రయాణీకులు రాకపోకలకు, గ్రామస్తులు స్నానాలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు పిల్లలు మహిళలు జారి పడి ప్రమాదాలకు గురి కావాల్సి పరిస్థితులు నెలకొంటున్నాయి. కార్తీక మాసం లో భక్తులు వేకువ జామున నుండి నదీ లో స్నానాలు ఆచరిస్తుంటారు. ఇలాంటి ప్రాధాన్యత రేవు వద్ద మెట్లు నిర్మించాలని గ్రామస్తులు విన్నపాలు పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఈ నేపథ్యంలో యువకులు ఇసుక బస్తాలను మెట్లు రూపేణా అమర్చారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు పట్టని సమస్య, కనీసం తాత్కాలిక గా రాకపోకలకు యువత కృషి చేయడం పట్ల సర్వాత్ర అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.


ఇసుక బస్తాలతో మెట్లు ఏర్పాటు చేసిన దృశ్యం


ఇసుక బస్తాలతో మెట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

# చిత్రలేఖనం పోటీల్లో విక్టరీ విద్యార్థుల ప్రతిభ

**పాతపట్నం, అక్టోబర్ 17:**
ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "ప్రతిభా పాటవ చిత్రలేఖన పోటీలు"లో విక్టరీ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో ఆకట్టుకున్నారు. "పండగలు ం సంస్కృతి" అనే అంశంపై నిర్వహించిన ఈ చిత్రలేఖన పోటీల్లో విక్టరీ విద్యార్థులు తొలి మూడు స్థానాలను కైవసం చేసుకోవడం విశేషం. ప్రథమ స్థానం: తూలుగు జ్యోత్స్న, ద్వితీయ స్థానం: పెద్దింటి లక్ష్మీ ప్రసన్న, తృతీయ స్థానం: కర్రి మౌనిక, సుమారు వందమంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో విక్టరీ విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచనాపటిమ, రంగుల వినియోగం న్యాయనిర్ణేతలను మెప్పించాయి. ఈ సందర్భంగా స్కూల్ ఏవో శ్రీనివాసరావు మాట్లాడుతూ "విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మక రంగాల్లో కూడా ముందంజలో ఉండడం హర్షణీయం. చిత్రలేఖనం వంటి పోటీలు పిల్లల్లో ఆలోచనా శక్తి, సాంస్కృతిక అవగాహన పెంపొందిస్తాయి" అని అన్నారు. విజేతలకు స్కూల్ డైరెక్టర్ అప్పారావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేశారు.



బహుమతులు అందుకున్న చిన్నారులు

# ప్రతి విద్యార్థిలో క్రమశిక్షణ, దేశభక్తి ఉండాలి

## పాతపట్నం సిఐ ఎన్.సన్యాసి నాయుడు..

**పాతపట్నం, అక్టోబర్ 17:**
స్థానిక అమరజ్యోతి పాఠశాలలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కోర్స్లో మొదటి స్థాయి (ప్రవేశిక) అర్హత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎన్. సన్యాసి నాయుడు, స్కౌట్స్ అండ్ గైడ్స్ డివిజనల్ ఆర్గనైజర్ ఎన్. నాగేంద్ర, ట్రైనర్లు ఎమ్. జగదీశ్వరరావు, ఎస్. జగదీశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సోమేశ్వరరావు హాజరయ్యారు. వీరి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐ ఎన్. సన్యాసి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, మనసును మలిచే సాధనమని, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా సోదరభావం, సహకార భావం, జాతీయతాభావం, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురలీకృష్ణ, అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగి, విద్యార్థుల కృషిని అతిథులు అభినందించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, బాధ్యతాభావం, సేవా స్పృహ పెంపొందించడం సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. అమరజ్యోతి పాఠశాల విద్యార్థుల ఈ సాధన భవిష్యత్తులో దేశానికి అంకితభావంతో సేవలందించే పౌరులుగా ఎదగడానికి ప్రేరణగా నిలుస్తుంది అన్నారు.


అమర జ్యోతి స్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కోర్స్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న దృశ్యం



పాతపట్నం సిఐ ఎన్.సన్యాసి నాయుడును సన్మానిస్తున్న దృశ్యం

# హృదయ శ్వాస కోశ పునరుజ్జీవనంపై అవగాహన

**ఎల్ఎన్ పేట, అక్టోబర్ 17:**
లక్ష్మీ నర్సు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం ఆయుర్వేద వైద్యాధికారి పూజారి.పురుషోత్తం ఆద్వర్యంలో సీపీఆర్( కార్డియో పలమనేరి రేట్) పై అవగాహన కల్పించారు. ఆయుర్వేద వైద్యాధికారి పూజారి.పురుషోత్తం మాట్లాడుతూ ఎవరైనా శ్వాస తీసుకోవడం, హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేపట్టే అత్యవసర ప్రాణాలు కాపాడే ప్రక్రియ పై అవగాహన కల్పించారు. సీ గుండెకు సంబంధించి, పీ ఊపిరితిత్తులకు, ఆర్ రిసటేషన్ పునరుద్ధరణ, సీపీ ఆర్ ను హృదయ శ్వాస కోశ పునరుజ్జీవనం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

# బందపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

## 350 మందికి వైద్య సేవలు.. ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యం..

**మెలియాపుట్టి, అక్టోబర్ 17:**
పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆశీర్వాదంతో బందపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విశేషంగా విజయవంతమైంది. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ శిబిరం పాతపట్నం పరిధిలోనే ఒక ఆదర్శ వైద్య సేవా కార్యక్రమంగా నిలిచింది. 50 గ్రామాల నుండి భారీగా ప్రజలు తరలివచ్చారు. వెంకటాపురం, కొత్తూరు, మర్రిపాడు, దీనబందపురం, రామచంద్రపురం, పెద్దకేదారి, హడివాడ, దబ్బగుడి, కేరసింగి గుడా, నెరలోవ, ఎర్రమను గుడా తదితర 50కు పైగా గ్రామాల ప్రజలు ఈ శిబిరానికి హాజరయ్యారు. మొత్తం 350 మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో జెమ్స్ హాస్పిటల్ వైద్య బృందం ఉచితంగా నాణ్యమైన సేవలను అందించింది. కంటి, మోకాళ్ల, గుండె సంబంధిత (ఈ.సి.జి), గైనకాలజీ వంటి విభాగాల్లో నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అదే విధంగా అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేసి, ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయం చేసిన జెమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ తిరుపతి రావు, పీ.ఆర్.ఓ తెంబూరు రవి తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ విజయానికి సహకరించిన బమ్మిడి శాంబమూర్తి, అన్నపన రాజు (మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్), మాలతి శ్రీధర్ (పెద్దపదమపురం సర్పంచ్), కంచరనా కృష్ణమూర్తి, సునాపురం శ్రీధర్, మరియు బందపల్లి ప్రజానీకానికి నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు"మీ అందరి సహకారంతో ఈ వైద్య శిబిరం విజయవంతంగా సాగింది. ప్రజల ఆరోగ్య రక్షణలో భాగంగా మీరు అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి," అని మాజీ ఎంపీపీ భైరిసింగి లక్ష్మీనారాయణ, భైరిసింగి ధరణి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా బందపల్లి, పరిసర గ్రామాల ప్రజలు నాణ్యమైన వైద్య సేవలు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రజలందరికి వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ శిబిరం, ప్రజా సేవే పరమోత్తమం అన్న భావనను ప్రతిబింబించింది.


బందపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య బృందం

# ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**పాతపట్నం, అక్టోబర్ 17:**
జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం శుక్రవారం సరాలి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి డాక్టర్ సి.హెచ్. సత్యప్రకాశ్ మాట్లాడుతూ "గర్భకోశ వ్యాధుల పట్ల ప్రతి పశుపోషకుడికి అవగాహన అవసరం. సంతానోత్పత్తికి పనికిరాని పాడి పశువులను వైద్యుల సలహాతో చికిత్స చేయించుకుంటే, అవి మళ్లీ సంతానానికి పనికివస్తాయి," అని తెలిపారు. ప్రస్తుతం పాడి పశువుల ధరలు పెరగడం వల్ల కొత్త పశువుల కొనుగోలు కష్టంగా మారిందని, అందువల్ల తమ వద్ద ఉన్న పశువులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

# టెన్త్ టాపర్కు రామరాజు అభినందన

**పాతపట్నం, అక్టోబర్ 17:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగువాడలో ప్రధానోపాధ్యాయులు పి.ఆర్. వల్లభరావు అధ్యక్షతన, పాతపట్నం నగరానికి చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో , 2024 - 2025 విద్యా సంవత్సరంలో గంగువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బడియా చంద్రమౌళికి ,రామరాజు అభినందన పురస్కారం నగదు పురస్కారం, ముఖ్య అతిథుల చేతులు మీదుగా ప్రదానం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పి.ఆర్.వల్లభ రావుకి, ఉపాధ్యాయులు యు.చంద్రరావుకి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ గ్రేడ్ వన్ తెలుగు పండితులు బందన శ్రీనివాసరావు మాట్లాడుతూ-ప్రాణం కంటే విశ్వాసాన్ని రక్షించుకోవడం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్. గంగాధరరావు, ఉపాధ్యాయులు ఎం. షణ్ముఖరావు, వై. ప్రమీల కుమారి , కె. దైవకటాక్షం, బి.వి. నీలవేణి ,వై . సుందరమ్మ, డి. లక్ష్మణరావు, జె.శశివర్ణ, మహాలక్ష్మి పాడి, బి. నాగేశ్వరరావు, ఎన్. అప్పల నరసయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.


టెన్త్ టాపర్ బడియా చంద్రమౌళికి బహుమతి అందిస్తున్న దృశ్యం


అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

# తహసీల్దార్ను తక్షణం విధుల నుంచి తొలగించాలి

## దళిత నాయకులు..

**పాతపట్నం, అక్టోబర్ 17:**
కొత్తూరు తహసీల్దార్ కె. బాలకృష్ణ అధికార దుర్వినియోగం చేస్తున్నారని, వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని కొత్తూరు మండల దళిత నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దళిత నాయకులు మాట్లాడుతూ గత మండల సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ ప్రవర్తన తీవ్రంగా నిరాశ పరిచిందని పేర్కొన్నారు. సమావేశంలో ప్రోటోకాల్ పేరుతో తహసీల్దార్ వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద్పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అధికార పదవిని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. "మాటలు రాకపోతే దెబ్బలు తింటారు" అని తహసీల్దార్ మాట్లాడిన తీరు, ప్రజాప్రతినిధులను అవమానించేలా ఉందని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ "పదవిని సద్వినియోగం చేసుకోవాల్సిన తహసీల్దార్ ప్రజలతో, మహిళలతో దురుసుగా ప్రవర్తించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇటీవలి కాలంలో పొజిషన్ సర్టిఫికెట్ల జారీపై అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ అధికారి పై కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచిత ప్రవర్తన జరిగిన ఘటనలపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలనీ, దళిత సంఘాల పట్ల అన్యాయం జరిగిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని వారు కోరారు. సమావేశంలో కర్లెమ్మ ఎంపీటీసీ వడ్డీ గౌరీ కుమార్, టోంపల గోపి (మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్), టోంపల వెంకటరావు (జేఏసీ నాయకుడు), వడమ శ్రీనివాస్ రావు (మాజీ ఎంపీటీసీ ప్రతినిధి), శమ్మాన ఉదయ్ కుమార్, పుచ్చ అప్పారావు (కర్లెమ్మ ఆర్, ఆర్ సర్పంచ్), చింతాడ శ్రీను (ఇరపాడు గ్రామ ఎంపీటీసీ), ధూళి దాలయ్యా, పసుపురెడ్డి అశోక్ కుమార్ (పైడి కులం అధ్యక్షులు), దోర్నాన ఎందునాయుడు, బలగ సింహాచలం, బైరి సింహాచలం, తలసాని శ్రీను, లోపింటి అప్పలస్వామి, కలగాటి చిన్నారావు, ధూళి ఇల్లయ్య, తలచంద్ర రాంబాబు తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న దళిత నాయకులు.


మాట్లాడుతున్న దళిత నాయకులు.

# మీడియాపై కేసులు అప్రజాస్వామికం

## ప్రెస్‌క్లబ్, ఏపీయూడబ్ల్యూజే నిరసనలు.. సబ్ కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం..


సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

**మదనపల్లె, అక్టోబర్ 17 :**
రాష్ట్ర కూటమి ప్రభుత్వం, నెల్లూరు జిల్లా పోలీసులు గత ఐదు రోజులుగా మీడియాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న విధానాలను మీడియా సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం పాత్రికేయులు నిరసనలు చేపట్టారు. కల్తీ మద్యంపై ప్రచురించిన వార్తల పట్ల సాక్షి మీడియాపై అక్రమ కేసులను బనాయించడం, విచారణ పేరుతో వేధింపులకు గురి చేయడం తగదని ఏపీయుడబ్ల్యూజే, మదనపల్లె ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రతినిధులు ప్రభుత్వం పోలీసుల తీరును నిరసించారు. మీడియా సంస్థలు, ప్రతినిధులపై బనాయించిన అక్రమ కేసులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మీడియా పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని తప్పు పట్టారు. ముఖ్యంగా పత్రికా స్వేచ్ఛను కాపాడే విధంగా ప్రభుత్వాలు నడుచుకోవాలని వారు హితవు పలికారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏఓను కలిసి మీడియాపై బనాయించిన అక్రమ కేసులను వెనక్కి తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏఓకు వినతిపత్రాన్ని అందజేశారు. మీడియా ప్రతినిధుల విన్నపాలను ప్రభుత్వానికి తెలియపరుస్తానని సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఐజేయుసీ సభ్యులు బండపల్లి అక్కులప్ప, ఏపీయుడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అన్నమయ్య జిల్లా ట్రెజరర్ శ్రీధర్‌బాబు కుర్రా, ప్రింట్ మీడియా జిల్లా కార్యదర్శి వంశీధర్, ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసగౌడ్, ప్రెస్‌క్లబ్ కన్వీనర్ షామీర్‌బాష, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేష్, మదనపల్లె, రామసముద్రం, నిమ్మనపల్లె ప్రాంతాల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో ఆయుధపూజ

**రామకుప్పం, అక్టోబర్ 17:**
స్థానిక మండల పరిషత్, రెవిన్యూ కార్యాలయంలో ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతిథులు పాల్గొని వేద పండితుల మంత్రాచారణతో ఆశీర్వచనం చేశారు. అలాగే తహసిల్దార్ సిబ్బందికి వీర్నగపురం గ్రామానికి చెందిన నాగరాజు కుర్చీలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కౌలేష్, ఇంచార్జ్ ఎంపీడీవో మురళీధర్ రెడ్డి, రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్ష, మాజీ వెంకటరమణ, ఆంజనేయ రెడ్డి, నేతలు సీతాపతి, రామ్మూర్తి, గుర్రప్ప, వెంకటరమ గౌడు, విశ్వనాథ్, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, వెంకటాచలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్ కార్యాలయానికి కుర్చీలు అందిస్తున్న నేతలు



# నేడు శ్రీ బుష్యశృంగ మహాముని శ్రీ రంగరాయల పూజా కార్యక్రమం

**శింగనమల, అక్టోబర్ 17:**
శింగనమల మండలం శింగనమల క్రాస్‌లో శనివారం మధ్యాహ్నం 12:00 గంటలకు శ్రీ బుష్యశృంగ మహాముని శ్రీ రంగరాయల పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకుతు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తాదులి పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

# సుప్రీంకోర్టు జడ్జిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**రామకుప్పం, అక్టోబర్ 17:**
భారత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ రామకృష్ణ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసిల్దార్ కౌలేష్ కు వినతిపత్రం అందజేశారు. అక్కడ నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. అత్యున్నత న్యాయస్థానంలో ఉన్న జడ్జిపై దాడి చేయడం బాధాకరమన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రకాష్, నేతలు వెంకటేష్, పాపన్న, గోవిందప్ప, జయప్ప, రవీంద్ర, రమేష్, విజయ్ కుమార్, నాసిర్ భాష, రియాజ్ అహ్మద్, రంగప్ప, సెల్వరాజ్ ,వెంకటప్ప, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు


పిల్లలకువాటర్ బాటిల్స్, కలర్ పెన్సిల్లు అందిస్తున్న దాతలు

# విద్యార్థులకు బాటిల్స్, కలర్ పెన్సిల్లు, పెన్నులు వితరణ

**ముద్దనూరు, అక్టోబర్ 17:**
మండల పరిధిలోని తిమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు విద్యార్థులకు వాటర్ బాటిల్స్, కలర్ పెన్సిల్లు, పెన్నులు, రబ్బర్స్, తదితర వస్తువులను శుక్రవారం పాఠశాలలోవితరణ చేశారు. వారి తండ్రి నడమల వాసుదేవ రెడ్డి జ్ఞాపకార్థం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నీరజా, ఉపాధ్యాయులు అబ్బాస్, గంగయ్య యాదవ్, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి సోమన్నను కలిసిన బిజెపి నాయకులు

**అగళి, అక్టోబర్ 17 :**
శుక్రవారం మడకశిర నియోజకవర్గం లోని రాయదుర్గం మడకశిర రైల్వే లైన్ పరిశీలనకు విచ్చేసిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న ను మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి స్వగృహంలో మడకశిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు బిజెపి కిసాన్ మోర్చాజోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లింగప్ప, అగళి మండల అధ్యక్షురాలు విక్టోరియారాణి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. వీరితోపాటు హనుమంతరాజు, మంజు, రవీంద్ర, నరసింహప్ప, విరుపాక్షి,నారాయణప్ప, లక్ష్మీనారాయణ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు


కేంద్ర మంత్రి సోమన్నకు స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు


కేంద్ర మంత్రి సోమన్నకు స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు

# రొళ్ల ఎంపీడీవోకు షోకాజ్ నోటీసు

**రొళ్ల, అక్టోబర్ 17 :**
మండల ఎంపీడీవోకు జిల్లా పరిషత్ సిఇఓ శివశంకర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. కర్ణాటకలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్లో విధుల సమయంలో ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి డాబాలో ఉన్నారని గ్రహించిన ఎంపీపీ నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విధుల సమయాల్లో ఎంపీడీఓ డాబా లో వున్నా విషయాన్ని సీఈవో దృష్టికి పలుమార్లు తెలిపిన పట్టించుకుపోగా అతనిపై ఎటువంటి చర్య తీసుకోలేదని జిల్లా కలెక్టర్ శ్యాంసుందర్‌కు గురువారం ఎంపీపీ కవిత ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదుల్లో విధులు నిర్వహిస్తున్నా సమయంలో రెస్టారెంట్ లో ఉండడం ఎంపీడీవో నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అతనిపై ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు పేర్కొన్నారు. ఈ తతంగంపై జడ్పీ సీఈవో శివ శంకర్ ను వివరణ కోరగా శుక్రవారం ఎంపీడీవోకు సంజాయిషీ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు సీఈవో తెలిపారు.

# బిసి హాస్టల్‌లో అధికారుల నిద్ర

**రొళ్ల, అక్టోబర్ 17 :**
మండల పరిధిలోని రత్నగిరి బిసి హాస్టల్ లో శుక్రవారం స్పెషల్ ఆఫీసర్ ఎస్. శివ నారాయణ రెడ్డిఎంపీడీఓ నాగేశ్వర శాస్త్రి, హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా తో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు.హాస్టల్ లో కలియా తిరిగి పిల్లలకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రతి రోజు మెనుప్రకారం భోజనాలు వడ్డిస్తున్నారా లేరా అని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల పుస్తకాలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శివన్నారాయణ రెడ్డి
విద్యార్థుల చదువులను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ శివన్నారాయణ రెడ్డి

# అండర్ 17 వాలీబాల్ క్రీడాపోటీలు

**రొళ్ల, అక్టోబర్ 17 :**
అండర్ 17 వాలీబాల్ మండల స్థాయి పోటీలను శుక్రవారం రొళ్ళ డా. బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మైదానంలో మండల కోఆర్డినేటర్ మోహన్ పీడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ పాఠశాల ల నుండి వచ్చిన క్రీడాకారులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కల క్రీడాకారులను అక్టోబర్ 21 న డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.బాలుర జట్టులో పృధ్వీ రాజు,శేఖర్ తిలక్,అజిత్,సందీప్ (5 మంది గురుకులం),వేణు,ఆకాష్, మంజునాథ్,ఆజయ ( 6 నుండి 9 వరకు యం రాయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ),ప్రతాప్ (కాకి),తేజ (రత్నగిరి),జీవన్ (రొళ్ళ),రాజేష్ (అలుపనపల్లి) బాలికల జట్టు,భాను, కురంబి జహ్నావి ( రత్నగిరి),మానస, లక్ష్మీ,లక్ష్మీ ప్రియ,గౌతమి, అమూల్య,శాంతి,అక్షయ (4 నుంచి 10 యం రాయపురం) పావని,మౌనిక (రొళ్ళ ) ఉన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ మైలారప్ప, ఉపాధ్యాయులు , ఫిజికల్ డైరెక్టర్ లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మైలారప్ప


డివిజన్ స్థాయికి ఎంపికైన బాలికలు. డివిజన్ స్థాయికి ఎంపికైన బాలురు

# దేశంలోకి పవేశించిన ఈశాన్య రుతుపవనాలు

**ముద్దనూరు, అక్టోబర్ 17:**
దేశం నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించాయి. అదే సమయంలో దక్షిణాదిలోని ఐదు వాతావరణ సబ్ డివిజన్లపై ప్రభావం చూపే ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ మేరకు భారత వాతావరణ శాఖ(ఐఎండీ) గురువారం బులెటిన్‌ను విడుదల చేసింది. నైరుతి సీజన్‌లో దేశంలో పుష్కలంగా వర్షాలు కురిశాయి. నాలుగు నెలల సీజన్‌లో 869.6 మిల్లీమీటర్లకుగాను 937.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జూన్ 1నుంచి సెప్టెంబరు 30 వరకు నైరుతి సీజన్‌గా పరిగణిస్తున్నా, అక్టోబరు 15న రుతుపవనాలు పూర్తిగా వైదొలగాల్సి ఉంది. అయితే, ఒకరోజు ఆలస్యంగా గురువారం దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాలు వైదొలిగాయి. అదే సమయంలో తమిళనాడు, పుదుచ్చేరి, కోస్తాంధ్ర, రాయలసీమ, దక్షిణ కర్ణాటక, కేరళల్లో గురువారం ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయి. గడచిన 24గంటల్లో తమిళనాడు, కేరళ, కోస్తాంధ్ర, రాయలసీమల్లో వర్షాలు కురుస్తాయి. రుతుపవనాలు ప్రవేశించినట్టు ఐఎండీ నిర్ధారించింది.

# పెద్దపప్పూరులో ఎమ్మార్పీఎస్ ర్యాలీ

**పెద్దపప్పూరు, అక్టోబర్ 17:**
సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ పెద్దపప్పూరులో ఎమ్మార్పీఎస్. ఎంఎస్‌పి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఆదినారాయణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి. బిఆర్ గవాయిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. జరిగిన దాడి యావత్ రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై ,దళితులపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. దేశంలో దళిత వర్గాలు ప్రజలు ఏ స్థాయిలో ఉన్న ఇలాంటి ఆకృతాలు జరగడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. దాడికి పాల్పడినటువంటి వారిని వెంటనే శిక్షించాలని, వారి వెనుక ఉన్న ఎంతపెద్ద శక్తులైనా వారికి శిక్ష పడే విధంగా కేసు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు వెంటనే తీసుకోవాలన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పెద్దయ్య మాదిగ, మండల కార్యదర్శి ఎక్కులూరి శేఖర్ మాదిగ , చర్మాల మురళి, తప్పెట్ల కళాకారుల సంఘం నాయకులు మెరుగు పెద్దన్న, జింక పెద్దన్న, చర్మాల ఆదినారాయణ, కే.ఆది, కే.పెద్దన్న, ఆటో ఆదినారాయణ, జింక బాలరాజు, చింతకాయల రామయ్య, చింతకాయల నాగరాజు, అమ్మలదిన్నె నాగేంద్ర, మెరుగు పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీకృష్ణ స్వామి దేవాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు చర్మాల పెద్దిరాజు మాదిగ, మండల ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు చర్మాల గోపాల్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆదినారాయణ మాదిగ, విశిష్ట అతిథుల తాడిపత్రి నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు రామ లక్ష్మణ్ మాదిగ , తాడిత్రి నియోజవర్గం ప్రధాన కార్యదర్శి పసల కంబగిరి మాదిగ, సోమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్. పి లక్ష్మీనారాయణ మాదిగ, మాజీ జెడ్పిటిసి నారాయణ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాదిగ పాల్గొన్నారు.


పెద్దపప్పూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ

# గ్రామీణ విలేకరుల వ్యవస్థపై ఆధారపడిన పత్రికాసంస్థలు

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్..

**డి హిరేహాల్, రాయదుర్గం అక్టోబర్ 17:**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో గ్రామీణ విలేకరుల వ్యవస్థ విస్తరించిందని, పత్రికల యాజమాన్యాలు కూడా గ్రామీణ విలేకరుల వ్యవస్థపైనే ఆధారపడి మనుగడ సాగిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్ హాలులో సిఆర్ మీడియా ఆధ్వర్యంలలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కార్యక్రమాలకు ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ రాష్ట్ర ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈ పునశ్చరణ తరగతులు గ్రామీణ ప్రాంతాల విలేకరుల వృత్తికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ శిక్షణా తరగతులలో విలేకరులకు నైపుణ్యత నిబద్ధత గురించి వంటి అనేక అంశాలు తెలుసుకుంటారని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విలేకరులకు అలాగే కొత్తగా మీడియాలోకి వచ్చిన విలేకరులకు వృత్తిపరమైన అభివృద్ధి నైపుణ్యం నైతిక ప్రమాణాలు బాధ్యతాయుతమైన విధులు నేర్చుకుంటారని అన్నారు. విలేకరులు వార్త సేకరణ సమయంలో జరిగినది జరిగినట్టుగా ఉన్నది ఉన్నట్టుగా ప్రజలకు సమాచారం అందిస్తే సమాజంలో గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల ఒత్తిడితో జరిగిన సమాచారాన్ని దాచిపెట్టి తప్పుడు సమాచారాన్ని సృష్టించి వార్తలు రాస్తే ప్రజలు ప్రభుత్వాలు సహించవని ఆయన గుర్తు చేశారు. తన పరిధి దాటి విలేకరులు వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతావని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ కుమార్ కార్యదర్శి మొహమ్మద్ అయూబ్ జిల్లా ఎపిడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు భోగేశ్వర్ రెడ్డి రాయదుర్గం ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు కార్యదర్శి కమలక్షుడు గురు ప్రసాద్ తో పాటు జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రాంతాలు విలేకరులు పాల్గొన్నారు.


గ్రామీణ విలేకరుల శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్


గ్రామీణ విలేకరుల శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఏపీడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు



# ఎల్లమ్మ సినిమా హీరోగా దేవీశ్రీప్రసాద్

బలగం వేణు నిర్మించనున్న ఎల్లమ్మ సినిమాకు అరుదైన హీరో దొరికాడు. బలగం వంటి సూపర్ సక్సెస్ తర్వాత వేణు ఎల్లమ్మ అనే మరో చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తోండగా ఎడాదిన్నరగా హీరో విషయంలో తర్జన భర్జనలు జరుగుతూ ఉన్నాయి. నాని, నితిన్, శర్వానంద్, నిఖిల్, బెల్లంకొండ శ్రీనివాస్ ఇలా నలుగురైదుగురు పేర్లు తెరమీదకు వచ్చి పోవడం జరిగిపోయాయి. ఇక కథానాయుకల విషయంలోనూ సాయి పల్లవి, కీర్తి సురేశ్‌ల మధ్యే చర్చలు నడుస్తున్నట్లు వార్తలు ఎప్పటినుంచో ఉన్నాయి. అయితే.. తాజాగా ఈ స్థానంలోకి సంగీత దర్శకుడు దేవీ శ్రీ ప్రసాద్ పేరు రావడం సినీ లవర్స్‌ను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో హాల్‌చల్ చేస్తోంది. అంతేగాక ఈ సినిమాకు దేవీనే సంగీతం కూడా అందించనున్నట్లు సమాచారం.ఇప్పటికే డ్యాన్స్, నటనలోనూ దేవీకి అద్భుత ప్రతిభ ఉంది. అయితే ఈ వార్తల విషయంలో ఇప్పటివరకు అధికారిక ప్రకటన అయితే లేదు. మేకర్స్ , దర్శకుడు వేను, దిల్ రాజు, దేవీ శ్రీ ప్రసాద్ స్వయంగా స్పందిస్తే తప్ప ఈ వార్తలపై క్లారిటీ రాదు. ఇదిలాఉంటే.. కుమారి 21ఎఫ్ సినిమా సమయంలో దేవి శ్రీ ప్రసాద్‌ని నా ఎస్వీసీ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వంలో హీరోగా పరిచయం చేస్తాను అని దిల్ రాజు గతంలోనే మాట ఇచ్చాడు. కానీ దశాబ్దం గడిచినా అది ముందుకు పడలేదు. ఇప్పుడు ఈ చిత్రంతో అటు వేణు, ఇటు డీఎస్పీ ఇద్దరిని కలిపి సినిమా తీస్తే దిల్ రాజు ఇచ్చిన మాట కూడా నేరవేరినట్లే అవుతుందని టాక్ వినిపిస్తోంది. అయితే ఎల్లమ్మ సినిమా విషయంలో ఎలాంటి వార్తలు వస్తాయో ఎదురు చూడాలి.

# సామ్రాజ్యం ప్రోమో విడుదల




తమిళ అగ్ర హీరో శిలంబరసన్ టీఆర్ అలియాస్ శింబు హీరోగా జాతీయ అవార్డు దర్శకుడు, క్రియేటివ్ జీనియస్ వెట్రిమారన్ తెరకెక్కిస్తున్న చిత్రం అరసన్. తెలుగులో సామ్రాజ్యం పేరుతో రానుంది. తాజాగా ఈ చిత్రం ప్రోమోను యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఎక్స్ ద్వారా శుక్రవారం ఉదయం విడుదల చేశారు. ఇంకా షూటింగ్ పూర్తిగా పట్టాలెక్కని ఈ చిత్రం ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ కథతో రూపొందుతుండగా అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా విడుదల చేసిన ప్రోమో 4 నిమిషాలకు పైగా ఉండడమే గాక చూస్తే చాలా రా అండ్ రస్టిక్ లాగా ఉంది. హాత్యా నేరం అభియోగంతో కోర్టుకు వచ్చిన హీరో జడ్జి ముందు నాకేమీ తెలియదు నన్ను ఇరికించారు అని చెబుతూనే మరో వైపు యంగ్ హీరో ముగ్గురిని నరికి చేతులు కడిగే సన్నివేశాలను ప్రజెంట్ చేశారు. బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా బాగానే ఉంది. ప్రోమో ఆరంభఃలో జైలర్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ఎంట్రీ అతనితో హీరో మాట్లాడే డైలాగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా నా స్టోరీని ఎవరితో చేపిద్దామనుకుంటున్నారు.. ఎన్టీఆర్‌తో చేపించండి కుమ్మేస్తాడు అంటూ శింబ ఉచెప్పే డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. గతంలో వెట్రిమారన్, ధనుష్ కాంబోలో వచ్చిన వడ చెన్నై సినిమాను యూనివర్స్‌గా మార్చి అందులో ఓ పార్ట్‌గా ఈ సినిమాను తీసుకు వస్తున్నారు. చిత్రంలో సమంత, కీర్తి సురేశ్, కథానాయికలుగా చేయనున్నట్లు తెలుస్తోంది.

# సరదాగా సాగే కె ర్యాంప్ కిరణ్ అబ్బవరం వెల్లడి

'ఈ సినిమా చేయాలని అనుకున్నప్పుడే దీపావళికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ఖచ్చితంగా కుటుంబ సభ్యులందరూ కలసి చూసే చిత్రం అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. నన్నూ, మా చిత్ర బృందాన్ని నమ్మండి. ఈ దీపావళి పండుగ 'కె.ర్యాంప్' తో మరింత సరదాగా ఉంటుంది. ఇకపై నా అభిమానులు గర్వపడేలా సినిమాలు చేస్తా' అని హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. కిరణ్ హీరోగా జైన్స్ నాని తెరకెక్కించిన చిత్రమిది. యుక్తి తరేజా కథానాయిక. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మక్ నిర్మించారు. ఈ నెల 18న విడుదలవుతోన్న సందర్భంగా గురువారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంకా ఆయన మాట్లాడుతూ.. మాపై నమ్మకంతో రండి కడుపుబ్బా నవ్వించి తీరుతాం అని థియేటర్‌లో ఒక్కొక్కడికి బుర్రపాడు.. గుడ్డలు జారుడే అనేలా సినిమా ఉంటుందన్నారు. టికెట్ డబ్బులు వేస్ట్ అయ్యాయనే మాట రానివ్వమని అన్నారు. జైన్స్ నాని మాట్లాడుతూ 'సినిమా ÷-లకైమాక్స్‌లో ఒక చిన్న ట్విస్ట్ ఉంటుంది. మంచి సందేశం కూడా ఉంటుంది. అన్ని వాణిజ్య హంగులతో తెరకెక్కించాం. కిరణ్ అబ్బవరం పాత్రచిత్రణ సరికొత్తగా ఉంటుంది. ఇంతకు ముందెన్నడూ చేయని పాత్రను ఈ చిత్రంలో పోషించారు. ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. సినిమా కూడా అదే స్థాయిలో ఉంటుంది' అని చెప్పారు. రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను 47 రోజుల్లో పూర్తి చేశాం. కేరళలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిత్రీకరణ చేశాం. సెట్‌లో ప్రతి రోజూ నవ్వుకున్నాం. సెట్‌లో నవ్వించిన ఏ సినిమా కూడా సక్సెస్ విషయంలో గురి తప్పలేదు. 'కె- ర్యాంప్' కూడా మంచి విజయాన్ని అందుకుంటుంది' అని ఆకాంక్షించారు. సీనియర్ నటుడు వీకే నరేశ్ మాట్లాడుతూ 'ఈ సినిమా చూసిన తర్వాత అందరూ మహేశ్ బాబు, అల్లు అర్జున్, నాని తర్వాత కిరణ్ పేరే చెబుతారు. చేతన్ భరద్వాజ్ మంచి సంగీతం అందించారు. భవిష్యత్తులో జైన్స్ నాని పెద్ద దర్శకుడు అవుతాడు' అని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు విజయ్ కనకమేడల, వీఐ ఆనంద్, రామ్ అబ్బరాజు, సుబ్బు, నటుడు సాయికుమార్, హీరోయిన్లు విమలా రామన్, కామ్నా జెత్మలానీ, సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ పాల్గొన్నారు.






# ఆకట్టుకోలేకపోయిన తెలుసు కదా

ఆకట్టుకోలేక పోయిన తెలుసు కదా..మూవీ 'డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న సిద్ధు జొన్నలగడ్డను 'జాక్' సినిమా రిజల్ట్ నిరాశ పర్చింది. దాంతో కాస్తంత జాగ్రత్త పడుతూ 'తెలుసు కదా' మూవీని చేశాడు. నీరజ కోనను దర్శకురాలిగా పరిచయం చేస్తూ, ఈ మూవీని టీజీ విశ్వప్రసాద్, ఆయన కూతురు కృతి నిర్మించారు.

వరుణ్ (సిద్ధు జొన్నలగడ్డ) ఓ అనాధ. అతని స్నేహితుడు అభి (వైవా హర్ష). ఇద్దరూ చిన్నప్పటి నుంచి కలిసే పెరుగుతారు. మొదటి నుండి తనకంటూ ఓ సొంత కుటుంబం ఉండాలని కలలుకంటూ ఉంటాడు సిద్ధు. తన ప్రమేయం లేకుండానే జరిగిన ఓ బ్రేకప్ తర్వాత బుద్ధిగా అంజలి (రాశీఖన్నా)ని పెళ్లి చేసుకుంటాడు వరుణ్. పెళ్ళి అయిన కొన్ని నెలలకే అంజలికి పిల్లలు పుట్టరనే విషయం తెలుస్తుంది. దాంతో సరోగసీ ద్వారా పిల్లలను కనాలని అనుకుంటారు. అందుకోసం రాగ కుమార్ (శ్రీనిధి శెట్టి) అనే డాక్టర్ ముందు కొస్తుంది. వరుణ్, అంజలికి తాను సరోగసీ ద్వారా బిడ్డ కంటానని చెబుతుంది. అందుకు వరుణ్ అంగీకరించాడా? వరుణ్ కూ రాగాకు ముందే పరిచయం ఉందా? ఆ పరిచయాన్ని ఎందుకు వీళ్ళిద్దరూ అంజలి దగ్గర దాచి పెట్టారు? దాని పర్యవసానం ఏమిటీ? అనేది మిగతా కథ. ముక్కోణ ప్రేమకథా చిత్రాలకు కొదవలేదు. ప్రతి యేడాది ఎన్నో అలాంటి సినిమాలు వస్తూనే ఉంటాయి. ఇది అదే తరహా రోమ్ కామ్ మూవీ అయినా... ఇందులో విషయం కాస్తంత భిన్నమైంది. ముక్కోణ ప్రేమకథ కంటే కూడా పెళ్ళైన తర్వాత ఓ యువకుడి జీవితంలో జరిగిన విచిత్రమైన సంఘటనలను బేస్ చేసుకుని సాగే కథ ఇది. కొత్తగా పెళ్ళైన ఓ జంట మధ్యలోకి సరోగసీ మదర్ గా ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ వస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయనే అంశంతో నీరజ కోన ఈ కథను రాసుకున్నారు. ఫస్ట్ హాఫ్ ఆసక్తికరంగా సాగినా... సెకండ్ హాఫ్ లో వరుణ్ నిజాన్ని బయటపెట్టిన తర్వాత మూవీ స్పీడ్ తగ్గిపోయింది. అక్కడ నుండి క్లయిమాక్స్ వరకూ లవ్ అండ్ హేట్ రిలేషన్ లోనే కథంతా సాగింది. ఈ మూడు పాత్రల్లో ఎవరికి వారు... తాము తీసుకున్న నిర్ణయం కరెక్ట్ అనే భావనలో ఉన్నా... థియేటర్లోని ప్రేక్షకుడు మాత్రం ఎవరి పక్షానా నిలబడే పరిస్థితి ఉండదు. నాలుగు పాత్రల చుట్టూనే సినిమా అంతా సాగడం బోర్ కొట్టిస్తుంది. ద్వితీయార్థంలో డ్రామాను పక్కన పెట్టేసి, డైలాగ్స్ మీద మూవీని నడిపే ప్రయత్నం చేసింది నీరజా కోన. తీవ్రమైన భావోద్వేగాలను పండించాల్సి చోట పై పై సన్నివేశాలతో సినిమా సాగిపోయింది. లైఫ్ లో చిల్ అవ్వాలనుకునే కేర్ ఫ్రీ గర్ల్ గా శ్రీనిధి శెట్టి బాగానే చేసింది. రాశీ ఖన్నా పాత్ర హుందాగానే సాగినా సెకండ్ హాఫ్ లోని ట్విస్ట్స్ అండ్ టర్న్ ను ఎక్స్ ప్రెస్ చేయడంలో లోటు కనిపించింది. హీరో స్నేహితుడిగా వైవా హర్ష బాగా చేశాడు. అతని పాత్రే సినిమాలో కొంత రిలీఫ్ ను ఇచ్చింది. మిగిలిన మూడు, నాలుగు పాత్రలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయేవే... ఏ పాత్రకూ ప్రాధాన్యం లేదు.

# 650 కోట్లు వసూలు చేసిన కాంతారా

650 కోట్ల వసూళ్లను దాటేసిన కాంతారా కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో వచ్చిన కాంతార చాప్టర్ 1 చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇప్పటికే ఇప్పటికే రూ.650 కోట్లను అలవోకగా దాటి బాహుబలి ది బిగినింగ్ రికార్డును బద్దలుకొట్టిన ఈ చిత్రం తాజాగా గదర్ 2 రికార్డును అధిగమించింది. గదర్ 2 చిత్రం వరల్డ్ వైడ్‌గా రూ.700 కోట్ల వసూళ్లను సాధించగా.. ఈ రికార్డును చెరిపివేస్తూ.. కాంతార రూ.717 కోట్లతో దూసుకుపోతుంది. దీంతో దేశంలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్-20 చిత్రాల్లో కాంతార 16వ స్థానానికి ఎగబాకింది. 2025లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో రెండో ప్లేస్ దక్కించుకుంది. ఈ సినిమాలో రుక్మిణి వసంత్ కథానాయికగా నటించగా గుల్షన్ దేవయ్య, జయరాజ్ కీలక పాత్రల్లో నటించారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.